నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
1
సోమవారం జనవరి 15, 2024 w.navatelangana.com

నిరుపేద కుటుంబానికి అండగా కాంగ్రెస్

నవతెలంగాణ-గీసుకొండ



ఇటీవల బ్రెయిన్ డెడ్ అయి చనిపోయిన మండల కేంద్రానికి చెందిన కర్ణకంటి శ్రీకాంత్ చారి తల్లి తండ్రులకు అండగా కాంగ్రెస్ పార్టీ నిలిచింది. ఆదివారం శ్రీకాంతచారి తల్లిదండ్రులను జిల్లా నాయకులు అల్లం బాలకిషోర్ రెడ్డి పరామర్శించి రూ.10 వేల ఆర్థిక సాయం అందజేసి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఆయన వెంట మండల అధ్యక్షుడు తుమ్మనపల్లి శ్రీనివాస్, యూత్ అధ్యక్షుడు రుద్ర ప్రసాద్, మండల నాయకులు కొమ్ము శ్రీకాంత్,పస్సుల శివన్నారాయణ, మందపల్లి స్కూల్ హెచ్ఎం రామ్మూర్తి,కోట రాంబాబు తదితరులు ఉన్నారు.



మల్లిఖార్జున స్వామి ఆలయానికి ధ్వజస్తంభం వితరణ

నవతెలంగాణ - పర్వతగిరి

మండలం లోని గోపనపల్లి శ్రీ దూడల మల్లిఖార్జున స్వామి ఆలయానికి వర్కాల కనుకయ్య - గౌరమ్మ పుణ్య దంపతుల జ్ఞాపకార్థం ఆలయ అభివృద్ధి పునర్నిర్మానంలో భాగంగా వారి కుమారుడు, మాజీ సర్పంచ్ వర్కల స్వామి- అనసూయ ధర్మ దంపతులు, వారి కొడుకులు కోడళ్ళు వర్కాల ప్రభాకర్ - తరుణి, డాక్టర్ వర్కాల శ్రీనివాస్- సౌజన్య, వర్కాల అశోక్ -రేఖ దేవి ముని మనవలు మనవరాళ్లు, హర్షిత,దివిజ, ఆరుష్‌లు ధ్వజ స్తంభం వితరణకు రూ.300116 విరాళంగా ఇచ్చినట్లు ఆలయ చైర్మన్ బెల్లం బాలరాజు ఆదివారం తెలిపారు. వారు దేవాలయానికి, గ్రామానికి 3గుంటల భూమిని విరాళంగా తండ్రి జ్ఞాపకార్థంగా ఇచ్చారని తెలిపారు. వారి కుటుంబ సభ్యులు దూడలా మల్లన్న ఆలయ పునర్నిర్మాణం కోసం విరాళాలు ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పంజా మహేష్, ఎంపీటీసీ సూర రమేష్, ఉపసర్పంచ్ సూర అశోక్, మాజీ సర్పంచ్ బెల్లం వీరాస్వామి స్థానిక నాయకులు ప్రముఖులు పాల్గొన్నారు.

మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం.. రోడ్డున పడ్డ కుటుంబం

- ఓపెన్ మ్యాన్ హోల్‌లో పడ్డ ఆటో..
- తీవ్రగాయాలపాలై డ్రైవర్ మృతి

నవతెలంగాణ-కాశిబుగ్గ



గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఇంజినీరింగ్ విభాగం అధికారుల నిర్లక్ష్యంతో ఆదివారం ఓ నిండు ప్రాణం బలైంది. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 16వ డివిజన్ కీర్తి నగర్ బొడ్రాయి వద్ద ఆదివారం జరిగిన ప్రమాదంలో ఇటుకల మల్లేశం (51) అనే ఆటో డ్రైవర్ ప్రాణాలు కోల్పోయారు. కుటుంబ సభ్యులు, గీసుకొండ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఏనుమాముల ఎన్టీఆర్ నగర్ ప్రాంతానికి చెందిన ఇటుకల మల్లేశం (51) అనే వ్యక్తి ఆటో నడుపుతూ తన కుటుంబాన్ని పోషించు కుంటున్నారు. ఆదివారం కిరాయికి వెళ్లి ఇంటికి వస్తున్న క్రమంలో కీర్తి నగర్ బొడ్రాయి వద్ద ఉన్న మ్యాన్ హెూల్ లో ఆటో పడి మల్లేశంకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే స్పం దించిన స్థానికులు మల్లేశ ను ఎంజీఎం హాస్పిటల్ కు తరలించారు. అప్పటికే పరిస్థితి విషమించడంతో చికిత్స పొందుతూ మల్లేశం మృతి చెందాడు. మృతుడు మల్లేశంకు భార్య స్వరూప, ఇద్దరు కూతుర్లు ఉన్నారు. కుటుంబ పెద్ద మల్లేష్ మృతితో ఆయన కుటుంబం రోడ్డున పడింది. కీర్తి నగర్‌లో బొడ్రాయి వద్ద ఐదు నెలలుగా మిషన్ భగీరథ అధి కారులు పైప్ లైన్ వేసి మ్యాన్ హెూల్ పై కప్పు వేయలేదని స్థానిక ప్రజలు ఇదే విషయాన్ని ఇంజనీరింగ్ విభాగం అధికారుల దృష్టికి తీసుకెళ్లిన వారు స్పందించలేదన్నారు. మ్యాన్ హెూల్ తెరిచి ఉండడం వల్ల గతంలో అనేక ప్రమా దాలు జరిగినా ఇంజినీరింగ్ విభాగం అధికారులు పట్టించు కున్న పాపాన పోలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు తగిన చర్యలు తీసుకొని బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని స్థానికులు కోరుతున్నారు.



మాజీ మంత్రి, ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ - పర్వతగిరి

మండలం కేంద్రానికి చెందిన అర్షం ఆనందం అనారోగ్యంతో మృతి చెం దాడు. ఆదివారం బాధిత కుటుంబాన్ని, ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందిన జూలపెల్లి నర్సింహరావు, జనగామ బాలరాజు, చిదురు యాకంతం, నీరటి వీరన్నల కుటుంబాలను ఆదివారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, బీఆర్ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి బియ్యం పంపిణీ

నవతెలంగాణ-కాశిబుగ్గ

గ్రేటర్ వరంగల్ 3వ డివిజన్ పరిధిలోని పైడిపల్లిలో ఇటీవల మరణించిన జన్ను మరియమ్మ కుటుంబానికి ఆదివారం స్థానిక ఎమ్మెల్యే నాగరాజు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు 50 కేజీల బియ్యాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అత్యంత నిరుపేద కుటుంబానికి చెందిన మరియమ్మ కుటుంబానికి ప్రభుత్వం నుండి తగిన సహాయం విధంగా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జన్ను అరుణాకర్, ఎల్లయ్య, యుగేందర్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల పరామర్శ

నవతెలంగాణ - పర్వతగిరి

మండల కేంద్రంలోని ఆర్షం ఆనందం, దొనికెన శోభ మరణించగా వారి కుటుంబ సభ్యులను కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్‌రావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్‌లు ఆదివారం పరా మర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ వారి కుటుంబాలకు అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు కూసం రామచందర్, సొసైటీ డైరెక్టర్ జూలపల్లి గంగాధర్ రావు, సురేందర్ రావు, పిన్నింటి సునీల్ రావు, కంటెం సుధాకర్, పోకల శంకర్, బోట్ల వీరస్వామి, కనకరాజు, లింగాల యాకయ్య, చనమాల నరసయ్య మరియు గ్రామ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుడికి ఘన నివాళి

నవతెలంగాణ - చెన్నారావుపేట

మండల పరిధిలోని అక్కల్ చెడ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భూక్యరామ్ సింగ్ అనారోగ్య కారణంతో మతి చెందగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్, సర్పంచ్ తూటిపావనీ రమేష్, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మతుడి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు పులిశేరు రాజేందర్, మండల ఉపాధ్యక్షులు నన్నెబోయిన రమేష్ యాదవ్,కుండే కుమార స్వామి, సంపత్ రెడ్డి, ఉపసర్పంచ్ బాణోత్ వీరన్న నాయక్, మధు సుధన్ రెడ్డి, బోనగిరి సారయ్య, లావుడ్యా వెంకన్న, పెద్దమ్మల రాజేందర్,ముత్యం భద్రయ్య చందర్, రవి, వీరు నాయక్, లక్క కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.



'పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడులను కండించాలి'

నవతెలంగాణ-కాశిబుగ్గ

అమెరికా బ్రిటన్ సామ్రాజ్యవాద దేశాల అండతో పాలస్తీర్ణ ప్రజలపై ఇజ్రాయిల్ చేస్తున్న దాడులను కండించాలని సీపీఐఎంఎల్ న్యూ డెమోక్రసీ నా యకులు అన్నారు. పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయిల్ చేస్తున్న దాడులకు నిరసనగా ఆదివారం కిల వరంగల్ పడమరకోట చమన్ లోని అంబేద్కర్ విగ్ర హం వద్ద బండి కోటేశ్వరరావు అధ్యక్షతన నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా న్యూ డెమోక్రసీ నాయకులు ఆరెల్లి కృష్ణ, రాచర్ల బాలరాజు, తీగల జీవన్ మా ట్లాడుతూ.. రెండవ ప్రపంచ యుద్ధానికి ముందు ఉన్న పాలస్తీనా దేశాన్ని సామ్రా జ్యవాద దేశాలైన బ్రిటన్, అమెరికాలు పశ్చిమ ఆసియా ప్రాంతంలో తమ ప్రాబ ల్యం కోసం 1948లో కృత్రిమంగా ఇజ్రాయిల్ దేశాన్ని సృష్టించారని దీనిని వ్యతిరేకిస్తూ తమ భూ రక్షణ కోసం పోరాడుతున్న పాలస్తీనా ప్రజలను ఇజ్రాయిల్ జియోనిస్టు హంతక ప్రభుత్వం ఊచ కోత కోస్తున్నదని విమర్శించారు. ఇజ్రా యిల్ చేస్తున్న దారుణాన్ని గల్ఫ్ ప్రాంతంలో తమ ఆధిపత్యం కోసం అమెరికా బ్రిటన్ తదితర సామ్రాజ్యవాదం దేశాలు సమర్థిస్తూ ఆర్థిక సైనిక సహాయాన్ని అందిస్తున్నాయని అన్నారు. గత వంద రోజుల యుద్ధంలో దాదాపు 24 వేలకు పైగా పాలస్తీనా ప్రజలు మృతి చెందారని, అందులో 14 వేలకు పైగా 10 సంవత్సరాల లోపు పిల్లలే ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు నాయకులు బండి కుమార్, సారంగపాణి, మైదం సంజీవ, వేణుమాధవ్, గద్దల సంజీవ, మైదం శ్యామ్, ఇనుముల కృష్ణ, హరిబాబు, చంద్రమౌళి, సుద్దాల వీరన్న తదితరులు పాల్గొన్నారు.

సంగెం కాలువకు అడ్డుగా అడ్డకట్ట...

- అడ్డుకున్న మండల రైతులు

నవతెలంగాణ-ఖానాపురం



మండలంలోని పాకాల ఆయకట్టు సంఘం కాలువ నీటిపారుదలకు అడ్డుగా గుర్తుతెలియని వ్యక్తులు ఆదివారం అడ్డకట్ట వేస్తున్నారని సమాచా రంతో మండలోని బుధరావుపేట గ్రామానికి చెందిన రైతులు అక్కడికి చేరుకొని గొడవకు దిగడంతో అక్కడ నుంచి వెళ్లిపోయినట్లు రైతులు తెలిపారు. అనంతరం రైతులు మాట్లాడుతూ... ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాలసారంగా ఆయకట్టు పూర్తి తైబందని ఖరారు చేయడంతో, ఎంతో కష్టపడి నార్లు పోసి నాటు వేసే సమయానికి గుర్తుతెలియని వ్యక్తులు సంగెం కాల్వకు అడ్డుగా కట్టకట్టే ప్రయత్నం చేయడం బాధాకరమని అన్నారు. ఎటువంటి సమాచారం లేకుండా కాల్వకు అడ్డుకట్ట వేసి రైతు పొలాలకు నీరు అందకుండా చేసే ప్రయత్నం సరికాదని అన్నారు. రామప్ప నుండి పాకాల చెరువుకు తరలించే పైప్ లైన్ లీకేజీ కారణంగా పూర్తి తైబందీకి నీరు అందడం కష్టంగా మారిందని, దాని కారణంగానే సంగెం కాలువ నీటిని ఆపడానికి అడ్డుకట్ట వేస్తున్నట్లు తెలిపారు. ప్రజాప్రతినిధులు రైతులకు అండగా నిలబడి చివరి ఆయకట్టు వరకు నీరు అందించాలని ఈ సంద ర్భంగా వారు తెలిపారు. కృష్ణారెడ్డి, నాది నేని ఎల్లయ్య భూత మైసయ్య, వల్లపు సాంబయ్య, నాగరాజు తదితరులు ఉన్నారు.

రాష్ట్ర ప్రజలకు మకర సంక్రాంతి శుభాకాంక్షలు

- రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ

నవతెలంగాణ-వరంగల్



తెలంగాణ రాష్ట్ర ప్రజలకు రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆదివారం హనుమకొండ లోని తన ఇంటిలో భోగి, మకర సంక్రాంతి సందర్భంగా రంగోలి ముగ్గులు వేసి సంక్రాంతి పండగ ప్రాముఖ్యతను చాటారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు సిరి సంపదలతో విలసిల్లాలని అన్నారు.రైతులు వారు పండించిన పంట అధిక దిగుబడులు వచ్చి రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని అన్నారు. మహిళలు రంగో లి ముగ్గులు వేసి వారి వారి జీవితాల్లో రంగుల కళలు విరబూసేలా ఉండాలని అన్నారు. రంగులు అంటేనే నలుపు, తెలుపు, ఎరుపు అన్ని కలిస్తేనే రంగులు అని, ప్రజల జీవితాల్లో కష్ట సుఖాలు పౌర్ణమి అమావాస్య లాంటివి అన్నారు. తెలంగాణలో మొదలైన ప్రజా పాలనలో స్వేచ్ఛా సౌభాగ్యాలతో ప్రజలు సంతోషంగా పండుగ సంబురాలు జరుపుకోవాలని మంత్రి ఆకాంక్షించారు.

క్రీడలతో స్నేహ సంబంధాలు పెంపొందుతాయి

నవతెలంగాణ-గీసుకొండ



క్రీడా పోటీలలో గెలుపోటములు సహజమని పట్టుదలతో ప్రయత్నిస్తే విజ యాన్ని సాధించొచ్చని, స్నేహ సంబంధాలు పెంపొందించుకోవచ్చని కాంగ్రెస్ జిల్లా నాయకులు అల్లం బాలకిషోర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని జెడ్‌పి హెచ్ఎస్ స్కూల్ ఆవరణలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షుడు రుద్ర ప్రసాద్ అధ్యక్షతన వాలీబాల్,కబడ్డీ పోటీలు 14,15,16 మూడు రోజులపాటు క్రీడలు నిర్వహిస్తునానరు. ఆదివారం ముఖ్య అతిథిగా జిల్లా కాంగ్రెస్ జిల్లా నాయకులు అల్లం బాలకిషన్ రెడ్డి పాల్గొని క్రీడలను ప్రారంభించి మాట్లాడారు. క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు శారీరక ధృడత్వాన్ని పెంపొందించుకోవచ్చని అన్నారు. మండల స్థాయి నుండి దేశస్థాయి వరకు ప్రతిభ చాటిన క్రీడాకారులను ఆదర్శంగా తీసుకొని యువత క్రీడల్లో రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు చాడ కొమరారెడ్డి, మండల అధ్యక్షుడు తుమ్మనపల్లి శ్రీనివాస్, ఎంపీటీసీ దౌడు కోమల, గ్రామ అధ్యక్షుడు దౌడు ప్రవీణ్, కాంగ్రెస్ మండల నాయకులు కూసం రమేష్, కొమ్ము శ్రీకాంత్ అభిలాష్, జైహింద్, వినయ్, శీను, మహేందర్, నరేష్, సంతోష్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరినీ పర్మినెంట్ చేయాలి

- టూరిజం అవుట్ సోర్సింగ్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజమౌళి

నవతెలంగాణ -తాడ్వాయి



రాష్ట్రంలో అవుట్సోర్సింగ్ ఉద్యేయోగం చేస్తున్న ఉద్యోగులందరికీ పర్మనెంట్ చేయాలని టూరిజం ఔట్సోర్సింగ్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సబ్బు రాజమౌళి అన్నారు. ఆదివారం మేడారంలోని సమ్మక్క సారలమ్మ వనదేవతలను దర్శించుకు న్నారు. గద్దెల వద్దకు చేరుకొని సమ్మక్క సారలమ్మ పగిడిద్దరాజు గోవిందరాజు వనదేవతలను పసుపు కుంకుమ, చీర సమర్పించి ప్రత్యేక మొక్కులు చెల్లించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వంలో ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరినీ పర్మి నెంట్ చేస్తామని హామీ ఇచ్చి, గత ప్రభుత్వం మోసం చేసిందన్నారు. ఇప్పుడు వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం టూరిజం ఔట్సోర్సింగ్ వారిని పర్మినెంట్ చేసేవిధంగా చూడాలని కోరారు.

ముమ్మరంగా మీడియా పాయింట్ భవన నిర్మాణ పనులు

నవతెలంగాణ -తాడ్వాయి



మేడారంలో రూ.18 లక్షలతో పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో పంచాయతీరాజ్ (పీఆర్) గెస్ట్ హౌస్ నిర్మించారు. దీనికి కొంత బ్యాలెన్స్ మిగలగా ఎండోమెంట్ ఆవరణలో మంచ సమీ పంలో మీడియా పాయింట్ భవన నిర్మాణం ము మ్మరంగా నిర్మిస్తున్నారు. రెండు రోజుల్లో పునాదులు ప్రారంభమయ్యాయి. అధికారులు, గుత్తేదార్ ముంద్రాతి రాజమౌళి దగ్గర ఉండి నాణ్యతగా విధులను నిర్వహిస్తున్నారు. సకాలంలో నాణ్యతగా మీడియా పాయింట్ నిర్మించినట్లు తెలిపారు. దీంతో జర్నలిస్టు మిత్రులకు గద్దెల ప్రాంగణంలో జాతరలో వార్తల సేకరణ సులభతరం అవుతుందని తెలిపారు.



చిన్నారులకు పతంగులు పంపిణీ

నవతెలంగాణ-కాశిబుగ్గ

సంక్రాంతి పండుగ సందర్భంగా ఆదివారం కాశీబుగ్గలో లక్ష్మీ గణపతి సహకార పర్వ సంఘం అధ్యక్షుడు వంగరి రాంప్రసాద్ ఆధ్వర్యంలో పిల్లలకు పతంగులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా రాంప్రసాద్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను పిల్లలకు చిన్నతనం నుండే నేర్పిం చాలన్నారు. పరపతి సంఘం ప్రధాన కార్యదర్శి మండల సురేష్ ఉపాధ్యక్షుడు వేముల నాగరాజు సహాయ కోశాధికారి దుస్స కృష్ణ, ప్రతినిధులు చందు, సతీష్, మహేష్, ఆనంద్, రాజేశ్వరరావు, వంగరి రవి, శ్రీకాంత్, శ్రీనివాస్, పవన్, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.



రాహుల్ గాంధీ ప్రధాని కావాలని పొర్లు దండాలు

నవతెలంగాణ - చెన్నారావుపేట

భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ ఆదివారం ప్రారంభించిన భారత్ జోడోన్యాయ్ యాత్ర విజయవంతమై ప్రధాని కావాలని కాంగ్రెస్ పార్టీ వీరాభిమాని సప్పిడి నరేష్ పోర్లు దండాలు పెట్టారు. ఆదివారం మండల పరిధిబ లింగగిరి శ్రీ చెన్నకేశవ స్వామి జాతరలో భాగంగా పాల్గొని గుట్ట కింది మెట్టు నుండి గుట్టపై బాగానే ఉన్నా ధ్వజస్తంభం వరకు పోర్లు దం డాలతో మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం నరేష్ మాట్లాడుతూ, ప్రతిపక్షాల ఇండియా ఫోరం చైర్మన్‌గా కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఎంపిక కావడం సంతోషకరమన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ కూటమి విజయం సాధించి దేశానికి రాహుల్ గాంధీ ప్రధాని కావాలని ఆకాంక్షిం చారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు చిందం కుమార్, ఓరుగంటి ప్రభాకర్, సల్మాన్, సప్పిడి సాగర్, అనుముల సుధాకర్, దాసరి రాజు , తదితరులు పాల్గొన్నారు.



ముగ్గుల పోటీలు అభినందనీయం

నవతెలంగాణ - చెన్నారావుపేట

మహిళలను ప్రోత్సహించే విధంగా ముగ్గుల పోటీలు నిర్వహించడం అభినందనీయమని ఫ్రెండ్స్ యువజన సంఘం నాయకులన్నారు. ఆదివారం మండల పరిధిలోని ఎస్సీ కాలనీలో మహిళలకు సంక్రాంతి పండుగ పురస్కరించుకొని జోనల్ కబడ్డీ అసోసియన్ అధ్యక్షులు కంది కృష్ణ చైతన్య రెడ్డి ఆర్థిక సౌజన్యంతో సంక్రాతి ముగ్గుల పోటీలను ఫ్రెండ్స్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. కాలనీలోని 50మంది మహిళలు ఉచ్ఛహంగా పాల్గొనగా ముగ్గుల పోటీల న్యాయ నిర్ణేతలుగా ఉప్పునూతుల రాజు, వాకటి విక్రమ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ యువజన సంఘం అధ్యక్షుడు బారేపాక నవీన్, ప్రధాన కార్యదర్శి జంగిలి అజయ్, ఫ్రెండ్స్ యువజన సంఘం వ్యవస్థాపాక అధ్యక్షుడు సాధు నర్సింగరావు, యువజన సంఘం మాజీ అధ్యక్షులు జంగిలి కిరణ్, మందుల సాగర్, సింగిరెడ్డి అనిల్ తదితరులు పాల్గొన్నారు.



విజేతలకు బహుమతులు అందజేత

నవతెలంగాణ - పర్వతగిరి

మండల కేంద్రంలోని జెడ్పీఎస్ఎస్ పాఠశాలలో ఆదివారం జరిగిన ముగ్గుల పోటీలలో పాల్గొన్న విజేతలకు కెఆర్ ఫౌండేషన్ అధినేత కె ఆర్ సౌమ్య దిలీప్ రాజ్ పాల్గొని బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమం లో యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కందికట్ల అనిల్, పర్వతగిరి ఎంపీటీసీ బొట్ల మహేంద్ర, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు తొర్రి పద్మ, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్లూరి దిలీప్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ పర్వతగిరి మండల పార్టీ అధ్యక్షులు నీరటి ప్రశాంత్, యూత్ కాంగ్రెస్ నాయకులు పిట్టల లోకేష్, గొడుగు వినయ్, పిట్టల గణేష్, చీకటి రాజేష్, బొట్ల శ్రావణ్, నీరటి అజయ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
హనుమకొండ
సోమవారం | జనవరి 15, 2024 | www.navatelangana.com

ఎమ్మెల్యేను కలిసిన ఎన్ఎంఏ నూతన కార్యవర్గం

నవతెలంగాణ-హన్మకొండ



వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిని ఆదివారం హనుమకొండ బాలసముద్రంలోని ప్రజాభవన్‌లో నేషనల్ మెడికల్ అసోసియేషన్ నూతన కార్యవర్గం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు డాక్టర్ గుండా రవీందర్ సెక్రెటరీ డాక్టర్ మైదం రాజు, అడ్వైజర్స్ డాక్టర్ వి.మోహన్‌రావు, డాక్టర్ ఆర్.జగదీశ్వర్ ప్రసాద్, కాంగ్రెస్ లీడర్ డాక్టర్ పులి అనిల్, డాక్టర్ దుర్గాప్రసాద్, డాక్టర్ అరుణ్ డాక్టర్ సురేష్, డాక్టర్ ప్రశాంత్, డాక్టర్ ఉషారాణి, డాక్టర్ హరికృష్ణ, డాక్టర్ రాజు, డాక్టర్ పుట్ట మహేందర్ పాల్గొన్నారు.

ఐనవోలులో ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రత్యేక పూజలు

- పాల్గొన్న మాజీ మంత్రి దయాకర్ రావు, నాయకులు

నవతెలంగాణ-ఐనవోలు



శ్రీ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరితో కలిసి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, జెడ్పీ చైర్మన్ సుధీర్ కుమార్, జిల్లా డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్ రావు, మాజీ కార్పొరేషన్ చైర్మన్ నాగుర్ల వెంకన్న, జిల్లా నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



పండుగలతోనే మానవ సంభంధాలు మెరుగు

- గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ఈసీ మెంబర్ సంజీవ్

నవతెలంగాణ-హసన్‌పర్తి

పండుగలతోనే మానవ సంబంధాలు మెరుగుపడుతాయని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ కందుకూరి సంజీవ్ అన్నారు. గ్రేటర్ 66వ డివిజన్ కేంద్రం హసన్‌పర్తి పెద్ద చెరువు కట్టపై హసన్‌పర్తి వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని బోగి మంటలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వాకర్స్ అసోసియేషన్ డిప్యూటీ గవర్నర్ మారపల్లి రాంచంద్రారెడ్డి, గౌరవ అధ్యక్షుడు పావుశెట్టి వెంకటేషం, అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆకుతోట రమేష్, ఆరెల్లి వెంకటస్వామితో కలిసి బోగి మంటలు వేడుకలను ప్రారంభించి మాట్లాడారు. భారతీయ సనాతన ధర్మం, ఆచారాలు, వ్యవహారాలు, సంస్కృతి సాంప్రదాయల గురించి ప్రపంచదేశాలు గొప్పగా చెప్పుకోవడం భారతీయులుగా మనకు గర్వకారణమన్నారు. మన పూర్వీకులు మనకు అందించిన వారసత్వ సంపద మన సంస్కృతి, సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు మాత్రేమనని వాటిని తూచా తప్పకుండా ఆచరించి మన భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కుల, మతాలకతీతంగా జరుపుకునే పండుగలు భారతీయ జాతీయ సమైఖ్యతకు నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో హసన్‌పర్తి వాకర్స్ అసోసియేషన్ కోశాధికారి కోడెల మురళి, ముఖ్య సలహాదారులు రెబెల్లి ప్రకాష్, మోడెం అనిల్, వాకర్స్ కమిటీ సభ్యులు ఆకుతోట చంద్రమౌళి, వెంకట్‌రెడ్డి, సాయిని రాంరాజు, సదానందం, సాంబయ్య, బరుపటి జగదీశ్వర్, బరుపటి సంపత్, ఎలుకరాజు సదానందం, దాసరి వేణు, పర్శ సతీష్, వేల్పుల సాంబయ్య, వెంకటయ్య, రాంబాబు, రవి, పోతరాజు స్వామి తదితరులు పాల్గొన్నారు.



క్రీడలతోనే సంపూర్ణ ఆరోగ్యం : డీసీపీ సంజీవ్

నవతెలంగాణ-హసన్‌పర్తి

క్రీడలతోనే సంపూర్ణ ఆరోగ్యమని డీసీపీ సంజీవ్ అన్నారు. మండలంలోని ఎర్రగట్టుగుట్ట కిట్స్ కళాశాల మైదానంలో కిట్స్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇటీవల రాష్ట్ర స్థాయి బ్యాడ్మింటన్ చాంపియన్ షిప్ పోటీలలో అత్యుత్తమ ప్రతిభకనబర్చి జట్టు విజయానికి కారణమైన కిట్స్ వాకర్ సభ్యుడు, డీసీపీ సంజీవ్ సన్మాన కార్యక్రమ జరిగింది. ఈ సందర్భంగా పలువురు వాకర్స్ డీసీపీ సంజీవ్‌కు శాలువతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహిత, డీసీపీ సంజీవ్ మాట్లాడుతూ వయస్సు సంబందంలో లేకుండా ప్రతి ఒక్కరు క్రీడల్లో రాణించవచ్చన్నారు. ఏ రంగంలోనైనా రాణించాలంటే ఆయా రంగంలో సాధన తప్పనిసరి అన్నారు. ప్రస్తుత పోటీ యాంత్రిక జీవనంలో మానవుడు వేగవంతమైన జీవితానికి అలవాటు పడి శారీరక వ్యాయామాన్ని విస్మరించి అనారోగ్యానికి గురవుతున్నారని అన్నారు. ప్రతి ఒక్కరు రోజులో ఒక గంట సమయం వ్యాయామానికి కేటాయించి తమ ఆరోగ్యాలను కాపాడుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కిట్స్ వాకర్స్ అధ్యక్షుడు పావుశెట్టి శ్రీధర్, ప్రధాన కార్యదర్శి పుల్ల దుర్గారాం, కోశాధికారి గూడూరు లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షుడు బోడ యుగందర్, చకిలం చంద్రశేఖర్, నాగమల్ల సుదీర్, సభ్యులు కనపర్తి రమేష్, శంకర్‌రావు, రవికుమార్, వేల్పుల తిరుపతి, వల్లాల శ్రీకాంత్, గంద్రాతి రాంబాబు, కాలె యాదగిరి, గుండమీది విజయమోహన్, భిక్షపతి, ఏరుకొండ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



మహిళలు అన్ని రంగాలలో రాణించాలి

- బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తంగెళ్లపల్లి తిరుపతి

నవతెలంగాణ-హసన్‌పర్తి

మహిళలు అన్ని రంగాలల్లో రాణించాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తంగెళ్లపల్లి తిరుపతి అన్నారు. గ్రేటర్ 66వ డివిజన్ కేంద్రం హసన్‌పర్తి ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ఎమ్మెల్యే కేఆర్. నాగరాజు ఆదేశాల మేరకు మహిళలకు సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పోరెడ్డి మహెందర్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు కనపర్తి కిరణ్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై విజేతలైన మహిళలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఆరెల్లి వెంకటస్వామి, బండ చంటిరెడ్డి, పుల్ల రవిందర్, బల్సుకూరి శ్రీనివాస్, శశికుమార్, పోతరాజు ప్రభాకర్, గొర్రె కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత

- హోం శాఖ ప్రభుత్వ న్యాయవాది మామిడి రూపేందర్

నవతెలంగాణ-శాయంపేట

నేటి ఆధునిక కాలంలో ప్రతీ ఒక్కరూ మానసిక ఒత్తిడిలకు గురవుతున్నారని, ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందని హోం శాఖ ప్రభుత్వ న్యాయవాది మామిడి రూపేందర్ అన్నారు. మండల కేంద్రంలోని శ్రీ శివ మార్కండేయ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ సముదాయాలలో భోగి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం గోదాదేవీ రంగనాయకుల కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ఆయన కుటుంబ సమేతంగా కళ్యాణ వేడుకలలో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు మార్త రాజకుమార్, పురోహితులు రమేష్‌లు వేదమంత్రోచ్చారణల మధ్య అంగరంగ వైభవంగా కళ్యాణాన్ని జరిపించారు. అనంతరం భక్తులకు మహా అన్నదానం ఏర్పాటు చేశారు. శ్రీ మత్స్యగిరి స్వామి ఆలయంలో ఆలయ అర్చకులు ఆరుట్ల కృష్ణమాచార్యులు గోదారంగనాయకుల కళ్యాణాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్‌లు బాసాని సూర్య ప్రకాష్, సామల బిక్షపతి భక్తులు పాల్గొన్నారు.



నియోజకవర్గ అభివృద్ధే ప్రధాన ధ్యేయం : ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

- ముగ్గుల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతుల ప్రధానం

నవతెలంగాణ-కాజీపేట



నియోజకవర్గ అభివృద్ధి ప్రధాన ధ్యేయమని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. గ్రేటర్ వరంగల్ కాజీపేట మండలం 44వ డివిజన్ పరిధిలోని బట్టుపల్లి గ్రామంలో డివిజన్ అధ్యక్షుడు రాజారపు స్వామి అధ్యక్షతన కెఆర్ ఫౌండేషన్ సారథ్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ఆదివారం ముగ్గుల పోటీలు నిర్వహించగా ముఖ్య అతిథిగా వర్ధన్నపేట నియోజకవర్గ శాసనసభ్యులు కెఆర్ నాగరాజు హాజరై ముగ్గుల పోటీలలో గెలిచిన మహిళలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు హామీలను ఖచ్చితంగా అమలు చేసి తీరుతుందని నియోజకవర్గంలో పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామన్నారు. మహిళలకు చేయూత ప్రభుత్వ పథకాలను అందిస్తామని, నియోజకవర్గ అభివృద్ధి ప్రధాన ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో కాజీపేట మండలాధ్యక్షులు తొట్ల రాజు యాదవ్, జక్కుల సదానందం, కాయిత శ్రీనివాస్, అంకేశ్వరపు నాగేష్, చీమల రాజ్ కుమార్, రాజారపు కిరణ్, నాగపురి శ్రీకాంత్, కాయిత శ్రావణ్, కోతి బిక్షపతి, బొందుగుల సతీష్, దిలీప్, పాండు, బండారి రాజేష్, వల్లాల దయాకర్, కాయిత రాజేష్, జక్కుల హరీష్, జక్కుల నవీన్, జక్కుల రాజు, జక్కుల అరవింద్, ఎల్లావుల రామకృష్ణ, సాయి, జక్కుల నరేష్, జక్కుల బిక్షపతి,యాదగిరి,స్వామి పాల్గొన్నారు.

సీపీఎం ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు

నవతెలంగాణ-హనుమకొండ

సీపీఎం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం గ్రేటర్ వరంగల్ 31వ డివిజన్ మహాత్మ జ్యోతిరావు పూలే నగర్ కాలనీలోని యుటిఎఫ్ భవన్‌లో భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు (సీపీఎం) ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఘనంగా ముగ్గుల పోటీ నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీలకు ముఖ్య అతిథులుగా సీపీఎం హనుమకొండ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సారంపల్లి వాసుదేవరెడ్డి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు హనుమకొండ సౌత్ మండల కార్యదర్శి మంద సంపత్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ అనగానే ప్రతీ గ్రామంలోని వ్యవసాయ కూలీ, వ్యవసాయం చేసే ప్రతీ రైతు తన యొక్క పండించిన ధాన్యాన్ని నవధాన్యాలను తన ఇంట్లో ఉన్న గుమ్మిటలోకి తీసుకొచ్చి సిరుల సంపదని వచ్చిందని ఆనందపడే మహోత్సవం సంక్రాంతి పండుగ అని తెలిపారు. అన్ని పండుగల్లో అతి ప్రాధాన్యత కలిగిన పండుగను ఇప్పుడున్న పరిస్థితులలో ప్రతీ ఒక్క పేద వాడి బ్రతుకు ఏలాంటి సంతోషాలు లేకుండా కనీసం రోజువారి కూలీ పని దొరకలేని పరిస్థితుల్లో ప్రజలు జీవిస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.

కుటుంబ సంతోషాలని కలుగజేసే విధంగా ఈ యొక్క పండుగ వాతావరణ దిక్సూచిగా ఆర్థిక పునాదికి ప్రాధాన్యతనిచ్చేవిగా ఉండాలని అలాంటి అవసరాలని, పరిస్థితిని పాలకవర్గాలు తీసుకురావాలని కోరారు.

ఈ కార్యక్రమంలో న్యానిర్ణేతలుగా అలకుంట యాకయ్య, కంచర్ల కుమారస్వామి, దూడపాక రాజేందర్, బొల్లారం సంపత్, అలాకుంట మల్లయ్య, మామునూరు శ్రీవాణి, మేకల రమ్య తదితరులు పోటీలో పాల్గొన్నారు.



యువత పొదుపు అలవర్చుకోవాలి

- మిత్ర కార్పోరేషన్ అధ్యక్షులు పొడిచెట్టి విష్ణువర్ధన్

నవతెలంగాణ-హన్మకొండ

యువత పొదుపు చేయడం అలవాటు చేసుకోవాలని, చేసుకున్న పొదుపును పద్ధతిగా వాడుకోవాలని మిత్ర కార్పొరేషన్ నూతన అధ్యక్షులు డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్ అన్నారు. మిత్ర కార్పొరేషన్ సర్వసభ్య సమావేశం ఆదివారం వరంగల్ హంటర్ రోడ్డులో నిర్వహించగా సభ్యులనుద్దేశించి విష్ణువర్ధన్ మాట్లాడారు. మిత్ర కార్పొరేషన్ గత 13 సంవత్సరాలుగా సభ్యుల సమిష్టి సహకారంతో ముందుకు సాగుతుందని, సభ్యుల ఆర్థిక అవసరాలను తీర్చుతూ భరోసా కల్పిస్తున్నామన్నారు. రాబోయే కాలంలో సభ్యుల సంఖ్యను పెంచడంతో పాటు సభ్యుల సలహాలు,సూచనలు తీసుకుంటూ కార్యవర్గ సభ్యులతో చర్చించి కార్పొరేషన్ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. సమావేశంలో ప్రధాన కార్యదర్శి నోముల సదానందం సంవత్సర కాలంలో చేపట్టిన కార్యక్రమాల నివేదికను ప్రవేశపెట్టారు. అనంతరం కోశాధికారి కాసం రాజు సంవత్సర కాలం ఆదాయ, వ్యయాలతో కూడిన నివేదిక సమర్పించారు. ఈ రెండు నివేదికలను సభ్యులు ఆమోదించారు. రాబోయే సంవత్సర కాలానికి గాను పలు తీర్మాణాలను, ప్రతిపాదనలను ప్రవేశ



పెట్టగా సభ్యుల సలహాలు, సూచనలతో ఆమోదించారు. అనంతరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

నూతన కమిటీ...

మిత్ర కార్పొరేషన్ నూతన కమిటీకి అధ్యక్షులుగా డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్, ఉపాధ్యక్షులుగా రుద్రోజు సుగ్రీవచారి, ప్రధాన కార్యదర్శిగా నోముల సదానందం, ఆర్గనైజింగ్ సెక్రటరీగా జడల లక్ష్మీనారాయణ, కోశాధికారిగా కాసం రాజు, కార్యవర్గ సభ్యులుగా మాదారపు రాము, కడార్ల పరమేశ్వరా చారిలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీకి పలువురు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.



సమ్మయ్యనగర్‌లో ముగ్గుల పోటీలు

- బహుమతులు ప్రధానం చేసిన ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

హన్మకొండ 57వ డివిజన్ సమ్మయ్య నగర్‌లో హన్మకొండ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ సంపత్ యాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి హాజరై ముగ్గులను వీక్షించారు. ముగ్గుల పోటీలో గెలుపొందిన ప్రథమ విజేత తౌటం మహేశ్వరి, రెండవ విజేత పోతుగంటి సృజన, మూడవ విజేత దేవర చంద్రలకు ఎమ్మెల్యే బహుమతులు అందజేయడంతో పాటు పోటీలో పాల్గొన్న వారందరికి కన్సోలేషన్ బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు జె.సుధాకర్. ఆర్.నర్సింహా, డి.దామోదర్, వై.నారాయణ, టి.వెంకటయ్య పాల్గొన్నారు. ముగ్గుల పోటీ న్యానిర్ణేతలుగా డాక్టర్ విజయలక్ష్మి, డాక్టర్ ఎస్.రవళి, బర్ల అనిల్, ఎస్.పాల్సన్ తదితరులు పాల్గొన్నారు.



బీజేపీ నాయకున్ని పరామర్శించిన బండి సంజయ్

నవతెలంగాణ-ఎల్కతుర్తి

మండలంలోని దామర గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బిజెపి నాయకుడు సోలంకి రాజేశ్వరరావు పక్షవాతంతో బాధపడుతుండగా, బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ పరామర్శించారు. వారికి కుంటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఆయన వెంట జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, మండల పార్టీ అధ్యక్షులు కుడితాడి చిరంజీవి, మంతుర్తి శ్రీకాంత్, రజినీకాంత్, బిజెపి నాయకులు ఉన్నారు.

అయోధ్య అక్షింతల పంపిణీ

నవతెలంగాణ-ఐనవోలు

మండలంలోని పెరుమాండ్ల గూడెం గ్రామంలో అయోధ్య నుండి వచ్చిన తలంబ్రాలను ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నందనం సొసైటీ వైస్ చైర్మన్ తక్కలపెళ్లి చందర్రావు, సర్పంచ్ పిడుగు రజిత, మాజీ సర్పంచ్ కావటి స్వామి, తక్కలపల్లి యుగేందర్, మండల ఎస్సీసెల్ అధ్యక్షులు దుప్పెల్లి కొమురయ్య, తక్కలపల్లి పాపారావు, ఐనవోలు ఆలయ డైరెక్టర్ కూస చిరంజీవి రెడ్డి, డాక్టర్ రాజు,రాజారపు వెంకటేశ్వర్లు,పిడుగు రాజు, మేకల కుమార్, పిడుగు నరేందర్, సాయికుమార్, బుర్రి నరేష్, పొన్నాల మధు, అరవింద్ చారి తదితరులు పాల్గొన్నారు.

కామారంలో...

ఆత్మకూరు : మండలంలోని కామారం గ్రామంలోని శ్రీ రామాంజనేయ భక్త మండలి ఆధ్వర్యంలో అయోధ్య రామమందిరం నుండి వచ్చిన అక్షింతలను ఆదివారం గ్రామంలో గడప గడపకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు శివాలయం, వేణుగోపాల స్వామి ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ చైర్మన్, తిప్పని, వైస్ చైర్మన్, గోల్కొండ వెంకన్న, సభ్యులు, అట్ల రమేష్, శ్రీనాథ్, కే.రంజిత్, రవి, శ్రీనివాస్, పైడి, కైలాసపతి, సంభ రెడ్డి, భక్తులు ప్రజలు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు సమీన ఎంపిక

నవతెలంగాణ-ఆత్మకూరు

ఆత్మకూరు మండలంలోని హౌజుబుజుర్గు గ్రామానికి చెందిన సయ్యద్ సమీన జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైంది. ఈ సందర్భంగా ఆత్మకూరు కాంగ్రెస్ మండల నాయకులు మార్క రజనీకర్ గౌడ్, ఆత్మకూరు సర్పంచ్ పర్వతగిరి రాజు క్రీడాకారిణి సయ్యద్ సమీనను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జాతీయస్థాయి హ్యాండ్ బాల్ పోటీల్లో ప్రతిభ కనబరిచి తల్లి దండ్రులకు గ్రామానికి, మండలానికి మంచి పేరు తేవాలని వారు ఆకాంక్షించారు. ప్రయాణ ఖర్చులకు రజనీకర్ క్రీడాకారిణికి ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ ఖాసిం, సయ్యద్ షరీఫ్, ఇఫ్తాకార్, సయ్యద్ కరీం, షేక్ నైమత్ పాల్గొన్నారు.



ఇనుగాల వెంకట్రాంరెడ్డికి ఎమ్మెల్సీ టికెట్ ఇవ్వాలి

- నడికూడ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్

నవతెలంగాణ-నడికూడ



పరకాల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన, పార్టీ కోసం అహర్నిశలు కృషి చేసిన కాంగ్రెస్ నాయకులు ఇనుగాల వెంకటరామిరెడ్డికి ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలని పరకాల నియోజకవర్గం నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర దేవేందర్ గౌడ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2014నుండి పరకాల నియోజకవర్గంలోని కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుతూ 2018 ఎన్నికలలో పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే టికెట్ ఆశించినప్పటికి కాంగ్రెస్ అధిష్టానం నిర్ణయం ప్రకారం కొండ సురేఖకు పరకాల టికెట్ కేటాయించిన కూడా అప్పటి నుండి ఇప్పటి వరకు పరకాల నియోజకవర్గ కార్యకర్తలను, పార్టీని బలోపేతం చేస్తూ గ్రామ కమిటీలు, మండల కమిటీలు వేసి పార్టీ కోసం కష్ట పడిన మొన్నటి ఎన్నికలలో కూడా టికెట్ ఆశించినప్పటికి అధిష్టానం రేవూరి ప్రకాష్ రెడ్డికి టికెట్ కేటాయించారు. అయినప్పటికి పార్టీ గెలుపుకు అహర్నిశలు పని చేసి పార్టీ గెలుపుకు కృషి చేసిన ఇనగాలకు ఎంమ్మెల్సీ పదవి ఇవ్వాలని కోరారు.

55వ డివిజన్‌లో పతంగుల పంపిణీ

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

55వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పతంగులను ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా 55వ డివిజన్ అధ్యక్షులు సంఘాల ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ భోగిమంటల పండుగ సందర్భంగా ఆహ్లాదకరంగా డీజే సౌండ్స్‌తో పతంగులు మొత్తం ప్రోగ్రాం స్పాన్సర్ చేసిన డివిజన్ నాయకులు బూర శ్రీకాంత్ గౌడ్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బూర సారంగ పాణి గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు మార్కరాజు, యువజన కాంగ్రెస్ నాయకులు సంఘాల చిట్టిబాబు, అటికం ప్రదీప్ గౌడ్, బండారి సుభాష్, బూర రాజేందర్, డిసిసి ఉపాధ్యక్షులు శశి గౌడ్, అల్లం రాకేష్, భీమారం యూత్ కాంగ్రెస్ నాయకులు సంఘాల నవీన్, అరకిల నాగరాజు, అల్లం సన్నీ, వంశీ,ప్రణవ్,బొక్క పవన్, బూర శరత్ శివకృష్ణ, రాయకంటి సుభాష్, చెట్లపల్లి సత్యం పాల్గొన్నారు.

విదేశీ విద్య అందించడమే మా లక్ష్యం

- మేనేజింగ్ డైరెక్టర్ మెరుగు భరద్వాజ్

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

నగర ప్రజలకు విదేశీ విద్యను అందించడమే లక్ష్యంగా హన్మకొండ పట్టణంలో యూనీ ఎక్స్‌ప్రెస్ ఓవర్సీస్ ఎడ్యుకేషన్ కన్సల్టెన్సీ వారి హన్మకొండ బ్రాంచ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ కాంట్రాక్టర్ వేముల సత్యమూర్తి, ఈగ మల్లేశం, దుస్సా శివ శంకర్, తీన్మార్ మల్లన్న టీమ్ రాష్ట్ర అధ్యక్షులు రజినీ కుమార్, హన్మకొండ జిల్లా అధ్యక్షులు రమేష్ కుమార్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ మేర్గు భరద్వాజ్ మాట్లాడుతూ ఉన్నత విద్య కోసం విదేశాలకు వెళ్లాలనుకునే విద్యార్థులు తాము అందించే సేవలను వినియోగించుకోవాలని తెలిపారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జనగామ
సోమవారం | జనవరి 15, 2024 | www.navatelangana.com

సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతిభింభం సంక్రాంతి

- ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



నవతెలంగాణ-పాలకుర్తి

సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతిబింబంగా సంక్రాంతి పండుగ ప్రత్యేకంగా నిలుస్తుందని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. ఆదివారం పాలకుర్తి నియోజకవర్గం ప్రజలకు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్రాంతి పండుగతో రైతులు, ప్రజలు సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. ప్రతీ ఒక్కరి జీవితాలలో నూతన కాంతి తీసుకు రావాలని, ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. కుటుంబ సమేతంగా ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో సంబరాలు జరుపుకోవాలని అన్నారు. సంక్రాంతి పండుగ రైతుల జీవితాల్లో నూతన ఒరవడిని నింపుతుందని అన్నారు.

కాంగ్రెస్ మైనార్టీ సెల్ మండలాధ్యక్షులుగా అబ్బాస్



నవతెలంగాణ-లింగాలగణపురం

మండల కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులుగా మండలంలోని వడిచర్ల గ్రామానికి చెందిన మహమ్మద్ అబ్బాస్‌ని జనగామ జిల్లా మైనార్టీ చైర్మన్ ఎండి జాఫర్ షరీఫ్ ఆదివారం నియమించారు. తన నియామకానికి సహకరించిన స్టేషన్‌ఘన్పూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ టిపిసిసి ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిరా, కాంగ్రెస్ జనగామ జిల్లా ఉపాధ్యక్షులు లింగాల జగదీశ్ చందర్‌రెడ్డి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాసాన్ పల్లిలింగాజీ, కాంగ్రెస్ మండలాధ్యక్షులు కొల్లూరు శివకుమార్, రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కీసర దిలీప్ రెడ్డి, జిల్లా, మండల నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. నాపై నమ్మకంతో పదవి ఇచ్చినందుకు రానున్న రోజుల్లో కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.



ముగ్గుల పోటీలు సాంప్రదాయాలకు ప్రతీకలు : ఎస్ఐ నరేష్

నవతెలంగాణ-తరిగొప్పుల

ముగ్గుల పోటీలు సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకలనీ స్థానిక ఎస్ఐ దూదిమెట్ల నరేష్ అన్నారు. సంక్రాంతి పండగ పురస్కరించుకొని మండల పరిధిలోని అక్కరాజుపల్లిలో తాటి వరలక్ష్మి వెంకటయ్య జ్ఞాపకార్థం వారి మనుమడు తాటి యోగ వెంకటేశ్వర్, మనుమరాలు తాటి జాస్విత దాతల సహకారంతో రెయిన్బో యూత్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ వీరేందర్, ఎస్సై నరేష్ పాల్గొన్నారు. గెలుపొందిన వారికి మొదటి బహుమతి మిక్సర్, రెండో బహుమతి కుక్కర్, తృతీయ బహుమతి ఐరన్ బాక్స్ అందజేశారు. అలాగే పాల్గొన్న ప్రతీ ఒక్కరికీ కూడా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ ముగ్గుల పోటీలు ఐక్యతకు ఆప్యాయతకు నిదర్శనం అన్నారు. అనంతరం అతిథులను యూత్ సభ్యులు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అరుణ, యూత్ అధ్యక్షుడు అంకం రాజు, ఉప అధ్యక్షుడు అనూప్, వార్డ్ సభ్యులు యాదగిరి, తాటి శ్రీనివాస్, యూత్ సభ్యులు అక్తర్, హరి ప్రసాద్, హరి గౌడ్, రవి గౌడ్, రాజు గౌడ్, ప్రసాద్, రాజు కుమార్, సాంబరాజు తదితరులు పాల్గొన్నారు.



గిరిజనులను ప్రోత్సహించేందుకే ముగ్గుల పోటీలు

- గిరిజన శక్తి జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి నాయక్

నవతెలంగాణ-పాలకుర్తి

గ్రామీణ, ఆవాస ప్రాంతాల్లోని గిరిజన యువతులను, విద్యార్థినీలను, మహిళలను ప్రోత్సహించేందుకే తండాల్లో ముగ్గుల పోటీలు నిర్వహించామని గిరిజన శక్తి జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడియా తిరుపతి నాయక్ అన్నారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం మండలంలోని పెద్దతండ (కె) పంచాయతీలో గల మేరామ, సేవాలాల్ ఆలయం వద్ద మైదానంలో యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలో గిరిజన విద్యార్థినిలు, యువతులు, మహిళలు పాల్గొన్నారు. ముగ్గుల పోటీలో ప్రతిభను కనబరిచిన యువతులకు కాంగ్రెస్ ఎస్టీ సెల్ మండలాధ్యక్షుడు లావుడియా భాస్కర్ నాయక్‌తో కలిసి బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా తిరుపతి నాయక్ మాట్లాడుతూ పండుగలు జరుపుకోవాలని గిరిజనులు పోటీ పడుచున్నారని, ముగ్గులు వేయడంలో గిరిజన యువతులు, మహిళలు అగ్రభాగాన నిలుస్తున్నారని తెలిపారు. ఇదే స్ఫూర్తితో రానున్న రోజుల్లో ప్రతీ తండాలో ముగ్గుల పోటీలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు శ్రీను నాయక్, సురేష్ నాయక్, దస్రు నాయక్, నరహరి నాయక్, అనిల్ నాయక్, తరుణ్ నాయక్, మల్లు నాయక్ బాలాజీ నాయక్, పవన్ నాయక్, యూత్ నాయకులు, తండా పెద్దలు పాల్గొన్నారు.



గ్రామ క్రీడాకారులు మట్టిలో మాణిక్యాలు

- కాంగ్రెస్ జిల్లా నాయకులు జింగిడి విధ్యానాధ్

నవతెలంగాణ-బచ్చన్నపేట

మట్టిలో మాణిక్యాలు గ్రామస్థాయి క్రీడాకారులని కాంగ్రెస్ సీనియర్ జిల్లా నాయకుడు జంగిటి విధ్యానాద్ అన్నారు. మండలంలోని పడమటికేశ్వపూర్ గ్రామంలో జంగిటి విధ్యానాధ్ బహుమతుల ప్రధాత ఆధ్వర్యంలో కబడ్డీ క్రీడల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలోనే మట్టిలో మాణిక్యలాంటి క్రీడకారులు ఉంటారని వారికి ప్రోత్సాహం ఇస్తే ఉన్నత శిఖరాలకు ఎదుగుతారన్నారు. గ్రామ ప్రజలకు యువ క్రీడాకారులకు సంక్రాతి పర్వదిన శుభాకాంక్షలు తెలియజేస్తు జంగిటి విద్యనాథ్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. క్రీడల్లో గెలుపొందిన వారికి ప్రథమ బహుమతి 5000, ద్వితీయ బహుమతి 3000 రూపాయలు అందజేయడం జరుగుతుందని తెలిపారు.



శ్రీ కాటమయ్య స్వామి బోనాలు

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండల కేంద్రం, నెల్లుట్ల గ్రామంలో గౌడ కులస్తుల ఆధ్వర్యంలో ఆదివారం భోగి పండుగను పురస్కరించుకుని గౌడ ఆరాధ్య దైవమైన శ్రీ కాటమయ్య మల్లన్న పట్నం వేసి బోనాలు చెల్లించి ముక్కు సమర్పించారు. మండల కేంద్రంలోని మల్లన్న మర్రి చెట్టు వద్ద కాటమయ్య దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి బోనాలు నైవేద్యం సమర్పించారు. ఈ కార్యక్రమంలో గౌడ కుల పెద్దలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అయోధ్య రామ అక్షింతలు వితరణ

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని కొత్తగట్టుసింగారం, తహరాపూర్, శాయంపేట గ్రామాలలో ఆదివారం అయోధ్య రామ మందిరం తీర్థ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇంటింటికి అక్షింతలను వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో మండల సంయోజకులు గిద్దమారి సురేష్, కేతిపల్లి ఆదిరెడ్డి, మహేశ్వరపు రాజు, కర్రు ఆదిరెడ్డి, గంగుల రమణారెడ్డి, తోట రాజమల్లు, వేణు, రమేష్, రంజిత్, శివాజీ, పురుషోత్తం రెడ్డి, సాంబరాజు, తదితరులు పాల్గొన్నారు.

ఓటమికి గెలుపే నాందిగా భావించాలి

- ముగిసిన 16వ రాష్ట్ర స్థాయి కబడ్డీ క్రీడలు
- క్రీడాకారులకు స్టేడియం అందుబాటులోకి తెస్తా
- ఎమ్మెల్యే కడియం శ్రీహరి



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

ఓటమిని గెలుపునకు నాందిగా భావించినప్పుడే భవిష్యత్తులో మరింతగా రాణిస్తారని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మండలంలోని చాగల్ గ్రామంలో కడియం ఫౌండేషన్ సహకారం, స్వాగత్ యూత్ ఆధ్వర్యంలో కబడ్డీ క్రీడల జిల్లా అధ్యక్షులు పోగుల సారంగపాణి సారథ్యంలో మూడు రోజులుగా జరుగుతున్న 16వ రాష్ట్ర స్థాయి కబడ్డీ క్రీడలు ఆదివారంతో ముగిశాయి. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాజరై గెలుపొందిన క్రీడా జట్లకు కడియం ఫౌండేషన్ సహకారంతో మొదటి బహుమతి సూర్యాపేట, రెండో బహుమతి జనగామ రూ. 60వేలు, రూ.40వేలు, 3వ బహుమతి జేఎస్ఎస్ హన్మకొండ, రఘునాథపల్లి మాజీ జెడ్పిటీసీ రూ.30వేలు, స్వాగత్ యూత్ 4వ బహుమతి కందుల రేఖా గట్టయ్య రూ.20వేలు, పీచర, 5వ బహుమతి అంబటి సత్యనారాయణ రాజు రూ.15వే లు, గోవర్ధనగిరి 6వ బహుమతి తోట కిరణ్ రూ.10వేలు దాతలుగా నిలిచి అందజేశారు. ఈ సందర్భంగా కడియం మాట్లాడుతూ అంపూర్తిగా ఉన్న స్టేడియం పూర్తి చేయించి క్రీడాకారులకు అందుబాటులోకి తెస్తామన్నారు. వరుసగా 16 ఏండ్లుగా కబడ్డీ క్రీడోత్సవాలకు సహకరించిన దాతలకు, గ్రామ ప్రజలకు అభినందించారు. నియోజక వర్గంలో క్రీడలు ఏర్పాటు చేసేందుకు కడియం ఫౌండేషన్ సహకారం ఎల్లవేళలా సిద్ధంగా ఉన్నామన్నారు. గ్రామీణ ప్రాంతాల యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలంటే సన్మార్గంలో నడిపించడానికి రాష్ట్ర ప్రభుత్వం చేయూత నివ్వాలన్నారు. గ్రామాల్లోని బెల్టు షాపులు మూసేయాలని కోరారు. క్రీడలు శారీరక దృఢత్వాన్ని పెంపొందించడంతో పాటు మేధో సంపత్తిని కలుగజేస్తాయన్నారు. ఆటల పోటీల్లో ఓడిన క్రీడాకారులు బాధపడవద్దని, భవిష్యత్తులో ఏలా గెలుపొందాలన్న పట్టుదలతో తర్ఫీదు పొందాలని సూచించారు. కబడ్డీ క్రీడోత్సవా లకు సహకరించిన దాతలకు, గ్రామ ప్రజలకు అభినందించారు.

అంతేగాకుండా ఉప సర్పంచ్ పొన్న రజిత రాజేష్ ఆటగాళ్లకు టీషర్ట్స్, ప్రోతహక దాతలుగా చిల్పూర్ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మామిడాల లింగారెడ్డి, చిల్పూర్ సర్పంచ్ ఉ ద్దేమారి బాలరాజు, నాయకులు మారుజోడు రాంబాబు, రాపోలు మధుసూదన్ రెడ్డి, ఇనుగాల యుగేందర్ రెడ్డి, దోమల ప్రభాకర్, మాదాసు వెంకటేష్, తోట వెం కన్న, పెసరు రమేష్ ప్రోత్సాహక బహుమతులు అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పొన్నం రజిత రాజేష్, జిల్లా నాయకులు బెలిదే వెంకన్న, పొట్లపల్లి శ్రీధర్ రావు, రాపోలు మధుసూదన్ రెడ్డి, కోతి రాములు, అన్నెపు ఐలయ్య, మండల ప్రధాన కార్యదర్శి అన్నెపు కుమార్, స్వాగత్ యూత్ అధ్యక్షుడు కూన రాజు, ఎస్ఎంసీ చైర్మన్ సమ్మయ్య, అమీర్, అన్నెపు ఐలయ్య, సతీష్, యాదగిరి, యూత్ అధ్యక్షుడు పొన్న రాజేష్, మహేష్, రంగు యాకయ్య, అన్నె పు అనిల్, రాజు, రమేష్, ప్రజేశ్, శ్రీకాంత్, దోమల అరుణ్, స్వాగత్ యూత్ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఆలేటి ఎల్లవ్వ జాతరకు సర్వం సిద్ధం

- ఉత్సవాలకు ముస్తాబవుసున్న ఎల్లవ్వ
- జాతరలో మౌలిక వసతులు కల్పించాలి
- జాతర నిర్వహణకు భారీ పోలీస్ బందోబస్తు





నవతెలంగాణ-పాలకుర్తి/పాలకుర్తి రూరల్

భక్తులకు కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారంగ నిలిచిన ఆలేటి ఎల్లవ్వ ఉత్సవాలకు ముస్తాబైంది. ఈనెల 16న మంగళవారం జరిగే ఎల్లవ్వ ఉత్సవాలకు నిర్వాహకులు సర్వం సిద్ధం చేశారు. ఈసారి జరిగే ఆలేటి ఎల్లవ్వ ఉత్సవాలు మంగళవారం కావడంతో ప్రత్యేకత సంతరించుకుంది. సంక్రాంతి పండుగ మరుసటి రోజు జరిగే ఆలేటి ఎల్లవ్వ జాతరకు సుమారుగా 50వేల మంది భక్తులు హాజరై దర్శించుకుంటారు. ఎల్లవ్వను దర్శించుకునేందుకు పాలకుర్తి, కొడకండ్ల, దేవరుప్పుల, రఘునాథపల్లి, జఫర్గడ్, లింగాలగణపురం, స్టేషన్‌ఘనపురం మండలాల నుండి భక్తులు వేలాదిగా తరలి రావడంతో పాటు బోనాలు, డోల్లు, డప్పు చప్పులతో తరలివచ్చి ఎల్లమ్మను దర్శించుకుంటారు. మేకలు, కోళ్లను బలిస్తారు. ఆలేటి ఎల్లవ్వ సమీపంలో ఉన్న తాటి చెట్టుకు ప్రత్యేకత ఉందని, సంతానం కలుగని మహిళలు తాటి చెట్టు వద్ద వరంపడితే తాటి చెట్టు పైనుండి పసుపు కుంకుమ వరం పట్టిన మహిళల ఒడిలో పడుతుందనే నమ్మకం.సంతానం కలుగుతుందని నమ్మకంతో మహిళలు వరం పడతారు. జాతరకు తరలివచ్చే భక్తులకు ఇలాంటి అసౌకర్యాలు కలగకుండా బమ్మెర సర్పంచ్ జలగం నాగభూషణం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కమిటీ ఏర్పాట్లను పూర్తి చేసింది. జాతరకు వేలాదిగా భక్తుల రద్దీ ఉండటంతో ఆలయ సమీపంలో ఒక నీళ్ల ట్యాంకు ఉండటంతో భక్తులకు త్రాగునీటి కటకట ఉంటుందని, తాగునీటి నివారణకు వాటర్ ట్యాంకర్లను ఏర్పాటు చేయాలని భక్తులు కోరుచున్నారు. బమ్మెర నుండి ఆలేటి ఎల్లవ్వ ఆలయం వరకు గత పాలకులు బీటీ రోడ్డు నిర్మిస్తామని హామీ ఇచ్చినప్పటికీ, హామీలు అమలు కాకపోవడంతో బీటీ రోడ్డు నిర్మాణ పనులు పూర్తి కాలేదని గ్రామస్తులు తెలిపారు. మట్టి రోడ్డు గుంతల నయంగా ఉందని, బిటీ రోడ్డుగా మార్చాలని ప్రజలు కోరుతున్నారు. ఎల్లమ్మ కుంటకు మత్తడి లో లేవల్ ఉండడంతో నీరు నిల్వ ఉంటుందని, దీంతో భక్తులు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. లో లెవెల్ మత్తడి పై హై లెవెల్ వంతెన నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు. టికెట్లు తీసుకుంటేనే దర్శనాలకు ప్రాధాన్యత ఇస్తున్నారని, ఉచిత దర్శనాలపై దృష్టి పెట్టడం లేదని, ఉచితదర్శనాలకు ప్రాధాన్యత ఇచ్చేందుకు నిర్వాహకులు దృష్టి పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

జాతరకు భారీ పోలీస్ బందోబస్తు

ఈనెల 16న జరిగే ఆలేటి ఎల్లవ్వ జాతరకు భారీగా పోలీస్ బందోబస్తు నిర్వహిస్తున్నామని పాలకుర్తి ఎస్సై తాళ్ల శ్రీకాంత్ తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ఆలేటి ఎల్లవ్వ జాతరకు వేలాదిగా భక్తులు తరలివస్తారని తెలిపారు. జాతరలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా వర్ధన్నపేట ఏసీపీ రఘు చందర్ ఆధ్వర్యంలో ఇద్దరూ సీఐలు ఐదుగురు ఎస్సైలు 42 మంది పోలీస్ సిబ్బందిని బందోబస్తుకు నియమించామని తెలిపారు. పోలీసులు కేటాయించిన పార్కింగ్ లోనే వాహనాలను ఏర్పాటు చేయాలని, జాతరకు వచ్చే భక్తులు నిర్వాహకులతో పాటు పోలీసులకు సహకరించాలని కోరారు.

ఉత్సవాలకు హాజరవుతున్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

ఈనెల 16న జరిగే ఆలేటి ఎల్లవ్వ ఉత్సవాలకు పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డితో పాటు కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి హాజరవుతారని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్‌లు తెలిపారు.

ప్రతీ మంగళవారం పూజలు నిర్వహిస్తాం : మాదరాజు నారాయణ, పూజారి



జాతర అనంతరం కూడా సంవత్సరం పొడుగునా ప్రతీ మంగళవారం ఆలయం శుభ్రం చేసి ధూప దీప నైవేద్యాలు సమర్పిస్తాం. ప్రత్యేక మొక్కలు చెల్లించేవారు పుట్టు వెంట్రుకలు తీసేవారు కూడా అదే రోజు వస్తుంటారు.

చట్ట సభల్లో బీసీ వాటా సాధించే వరకు పోరాటం

- ఆల్ ఇండియా ఓబీసీ జాక్ చైర్మన్ సాయిని నరేందర్



నవతెలంగాణ-పాలకుర్తి

దేశానికి స్వాతంత్రం వచ్చి 78 ఏళ్ల కాలంలో ఏ పార్టీలు అధికారంలో ఉన్న బీసీలకు అన్యాయమే చేస్తున్నారని, ఏ ఒక్క జాతీయ, ప్రాంతీయ పార్టీలు బీసీలను రాజ్యాధికారం వైపు తీసుకెళ్లడంలో ఘోరంగా విఫలమయ్యాయని, చట్ట సభల్లో బీసీ వాటా సాధించే వారకు పోరాటం చేస్తామని ఆల్ ఇండియా ఓబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్ అన్నారు. ఆల్ ఇండియా ఓబిసి జాక్ ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలో గల తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మహాసభ వ్యవస్థాపక అధ్యక్షులు బత్తుల సిద్దేశ్వర్, మేకపోతుల నరేందర్ గౌడ్‌తో కలిసి ఆయన మాట్లాడుతూ చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తితో పాటు బీసీ స్ఫూర్తితో బిసి రాజ్యాధికారం కోసం ఉద్యమించాలని పిలుపు నిచ్చారు. బీసీలను రాజకీయ పార్టీలన్నీ మోసం చేశాయని, చట్టసభల్లో బీసీల వాటా కోసం బీసీలు ఐక్యం కావాలని, స్థానిక సంస్థల నుండి చట్టసభల వరకు బీసీలు వాటా కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. బీసీలను రాజకీయ పార్టీలు అన్యాయం చేసినప్పటికీ, బీసీలే ఆయా పార్టీలకు వెన్నుదండగా నిలుస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా బీసీలు చైతన్యవంతమై చట్టసభల్లో వాటా కోసం కొట్లాడుదామని బీసీ సమాజానికి పిలుపు నిచ్చారు. మండల కమిషన్ ఏర్పాటు చేసేందుకు రాజకీయ పార్టీలు సహకరించినప్పటికీ బిజెపి మాత్రం వ్యతిరేకిస్తూ బీసీలను మోసం చేసిందని విమర్శించారు. ఇప్పుడు అదే భారతీయ జనతా పార్టీ ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల పేరుతో బీసీలను విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాలలో రాణించకుండా కుట్రలు చేస్తుందని, బిజెపి కుట్రలను తిప్పికొట్టేందుకు రాబోవు పార్లమెంటు ఎన్నికల్లో బీసీలు చైతన్య వంతులై బిజెపి రహిత రాజ్యాధికారాన్ని ఏర్పాటు చేసుకోవాలని పిలుపు నిచ్చారు. మనమెంతో మనకంత వాటా అనే నినాదంతో బీసీలు రాజకీయాలకు అతీతంగా ఐక్యంగా కలసి రావాలన్నారు.ఈకార్యక్రమంలో బహుజన కులాల ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షులు గుమ్మడిరాజుల సాంబయ్య, చాపర్తి కుమార్ గాడ్గే, సంగి వెంకన్న, పులి గణేష్, రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి ఏదునూరి మదర్, మండల అధ్యక్షుడు చిట్యాల సమ్మయ్య, మచ్చ సోమయ్య గౌడ్, జనహక్కుల పోరాట సమితి మోకు దెబ్బ రాష్ట్ర జిల్లా నాయకులు పోశాల వెంకన్న, కమ్మగాని వెంకటేశ్వర్లు, కారుపోతుల శ్రీనివాస్, విరమల్ల రాజు, ఎడవెల్లి సోము పాల్గొన్నారు.

గ్రామీణ యువత క్రీడల్లో ముందుండాలి

- డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో క్రీడోత్సవాలు
- అభినందించిన సీఐ సట్ల రాజు





నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

గ్రామీణ యువత క్రీడల్లో ముందుండాలని స్టేషన్‌ఘనపూర్ సీఐ సట్ల రాజు అన్నారు. మండలంలోని ఇప్పగూడెం గ్రామంలో భారత ప్రజాతంత్ర యువజన సమైఖ్య (డివైఎఫ్ఐ) ఆధ్వర్యంలో రెండు రోజులుగా నిర్వహిస్తున్న సంక్రాంతి క్రీడోత్సవాలకు ఆదివారం ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ముందుగా క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు.అనంతరంఆయన యువతనుద్దేశించి మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో ఉన్న యువతీ యువకులు చెడు మార్గంలోకి వెళ్లకుండా వ్యక్తిగత క్రమశిక్షణ ఏర్పరచుకొని క్రీడా, సేవా మార్గంలో నడవాలని, తద్వారా సమాజ శ్రేయస్సుకు ఉపయోగకరమన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహద పడతాయని, క్రీడలతో నైపుణ్యతను కనబర్చవచ్చని అన్నారు. డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో గత 40 సంవత్సరాలుగా ఈ క్రీడోత్సవాలను నిర్వహిస్తూ యువతను ప్రోత్సహిస్తున్నందుకు అభినందనలు తెలిపారు.భవిష్యత్తులోయువతను సన్మార్గంలో నడిపించేలా డివైఎఫ్ఐ మరింత ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మత్స్య కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మునిగెల రమేష్, గ్రామ రైతు సంఘం నాయకులు గట్ల మల్లారెడ్డి,ఎంపిటిసి గండి విజయలక్ష్మి,డివైఎఫ్ఐ, ప్రజా నాట్యమండలి గ్రామ కార్యదర్శులు నీరటి సంపత్, లింగనబోయిన శ్రీకాంత్, నాయకులు పొలాసు పరమేష్, మంద మహేందర్, తొడెంగల ఐలయ్య, పిట్టల నగేష్, సోమయ్య, కిష్టయ్య, శ్రీను, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



మృతుల కుటుంబాలను పరామర్శించిన సింగపురం ఇందిర

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని బండ్లగుడెం గ్రామానికి చెందిన రేషన్ డీలర్ మద్యల అంజయ్య దశ దినకర్మ కార్యక్రమానికి ఆదివారం టిపిసిసి ప్రధాన కార్యదర్శి, స్టేషన్‌ఘన్‌పుర్ ఇంచార్జ్ సింగపురం ఇందిరా పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కొత్తపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు గునిగంటి శేఖర్ తండ్రి వెంకటయ్య మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పోరెడ్డి మల్లారెడ్డి,దీలిప్ రెడ్డి, మండలాధ్యక్షులు శివ కుమార్, నీలం మోహన్, మండల నాయకులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

పట్టణంలో మంచినీటి సమస్యను పరిష్కరించాలి

- సీపీఎం పట్టణ కార్యదర్శి దాసరి మల్లేశం

నవతెలంగాణ-డోర్నకల్/గార్ల

డోర్నకల్ పట్టణంలో ప్రతీ వారం రోజులల్లో నాలుగు రోజుల పాటు మంచినీటి సరఫరా లేకపోవడం పట్ల త్రాగునీటి కోసం ప్రజలు అల్లాడుతున్నారని వెంటనే త్రాగునీటి సమస్యను పరిష్కరించాలని సీపీఎం పట్టణ కార్యదర్శి దాసరి మల్లేశం ప్రభుత్వ అధికారులను డిమాండ్ చేశారు. ఆదివారం సీపీఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మంచి నీటి ఎద్దడి ఉన్న యాదవ నగర్, న్యూ నెహ్రూ వీధి, సాయినగర్, ఇందిరానగర్‌లోని పలు వీధులలో పర్యటించి పలువురు మహిళలను మంచి నీటి సమస్యలను అడిగి తెలుసున్నారు. మున్సిపాలిటీ అధికారుల నిర్లక్ష్యం వలన గత కొన్ని రోజుల నుండి, పండుగ రోజున సైతం పట్టణ ప్రజలు త్రాగునీటి కోసం కట కటలాడుతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి పట్టణంలో మంచి నీటి ఎద్దడి నివారణకు కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు నవాబ్, బి.అశోక్ కుమార్, రాజేందర్, పుట్టా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులు పంపిణీ



నవతెలంగాణ-గార్ల

మండల కేంద్రంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ఎల్లంకి లక్ష్మీ నారాయణ జ్ఞాపకార్థంగా రాంపురం గ్రామంలో సీపీఐ మండల సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో విజేతలకు ఆదివారం ఎస్సై జీనత్ కుమార్, సీపీఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారధి, వైస్ ఎంపీపీ కట్టె బోయిన శ్రీనివాస్ బహుమతులు అందజేశారు. ఈ ముగ్గుల పోటీలలో ప్రథమ బహుమతి నాగబోయిన సౌజన్య, ద్వితీయ బహుమతి మాల్లోజు సాహితీ, తృతీయ బహుమతి పసునూరి లోహితలు గెలుపొందారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి జంపాల వెంకన్న, మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు నాదెండ్ల పద్మ, మండల కార్యదర్శి చిరుమర్రి వెంకట నర్సమ్మ గ్రామ మహిళలు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



కన్నుల పండుగగా గోదాదేవి కళ్యాణం

- నియోజకవర్గ ఇన్చార్జి హనుమాన్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-తొర్రూరు

డివిజన్ కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ధనుర్మాసం భోగి పండుగను పురస్కరించుకొని ఆదివారం గోదాదేవి కల్యాణ మహోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గోదాదేవి అమ్మవారిని భక్తులు మేళతాళాలతో వేదపండితులు, అర్చకులు వైభవంగా ఊరేగించారు. ఆలయంలో ఘనంగా గోదారంగనాథ వివాహ వేడుకలు అత్యంత వైభవంగా జరిపారు. పాడిపంటలతో, ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని వేడుకుంటూ అమ్మవారి కల్యాణాన్ని భక్తిప్రపత్తులతో నిర్వహించారు. అక్కడ వేదపండితుల మంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల నడుమ కల్యాణ క్రతువు కొనసాగింది. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శ్యామ్ సుందర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు దొంగరి రేవతి శంకర్, నర్క్యాటి గజానంద్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు సుంచు సంతోష్, నాయకులు పెదగాని సోమయ్య, జలకం శ్రీనివాస్, కొమరయ్య, జయపాల్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, మెరుగు మల్లేష్ గౌడ్, అశోక్ రెడ్డి, కిషన్ యాదవ్, శ్రీనివాస చారి, ధర్మారపు మహేందర్, రాంబాబు, భరత్, అర్చకులు ఓలేటి లక్ష్మణాచార్యులు, శ్యాంసుందర్, రాము, వేణు తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా గోదారంగనాధుల కల్యాణం

నవతెలంగాణ-మరిపెడ

మండలంలోని ఎడ్జర్ల గ్రామంలోని రామాలయంలో గోదాదేవి రంగానాధుల కల్యాణ మహోత్సవం ఆదివారం కన్నుల పండువగా జరిగింది. ఆలయ శాశ్వత కమిటీ చైర్మన్ కేతిరెడ్డి భారతి రెడ్డిసుధీర్ రెడ్డి నేతృత్వంలో భోగి పండుగనాడు గోదాదేవి, రంగానాధులను చూడముచ్చటగా అలంకరించారు. ఆలయ ప్రధాన అర్చకులు సముద్రాల సిద్దార్థాచార్యులు కల్యాణ మహోత్సవాన్ని భక్త సమూహంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. డాక్టర్ రావురి వెంకట్రెడ్డి, లక్ష్మి దంపతులు కల్యాణంలో స్వామివార్ల తరుపున పాల్గొన్నారు. కల్యాణమహోత్సవాన్ని పురస్కరించుకొని గోవింద నామాలతో ఆలయం ఆవరణ మారుమ్రోగింది. గ్రామంలోని భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి గోదారంగానాధుల కల్యాణాన్ని కన్నులార తిలకించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలు, అన్నదానాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కేతిరెడ్డి సుధీర్ రెడ్డి, డాక్టర్ కేతిరెడ్డి, విష్ణు, వర్ధన్ రెడ్డి ,నివేదిత. కేతిరెడ్డి వెంకట్ డాక్టర్ శ్రీదేవి దంపతులు, నరోత్తమరెడ్డి, చంద్రారెడి. గుర్రప్పతండ సర్పంచ్ బానోతు రమేష్, భక్తులు పాల్గొన్నారు.



రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తికి ఆర్థిక సహాయం

నవ తెలంగాణ-గూడూరు

మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన డోనికల శ్రీనివాస్ రెండు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడగా కాంగ్రెస్ పార్టీ నాయకులు బుడిగే సతీష్‌గౌడ్ ఆర్థిక సహాయం అందజేశారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ప్రవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శ్రీనివాస్‌ను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణపల్లి గ్రామస్థులు భూపతి శ్రీనివాస్, బత్తుల శ్రీనివాస్, కారింగుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు 'ఎర్రబెల్లి' పరామర్శ

నవతెలంగాణ-పెద్దవంగర

మండలంలోని కొరిపల్లి, చిన్నవంగర గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన పలువురు కుటుంబ సభ్యులను మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదివారం పరామర్శించారు. ఉస్మానియా విశ్వ విద్యాలయం టీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి బొచ్చుల సుధీర్ కుమార్ తండ్రి బొచ్చుల చంద్రయ్య, మట్టిపల్లి నందు, పాకనాటి సుధాకర్ రెడ్డి మృతి చెందారు.బాధిత కుటుంబ సభ్యులకు ఎర్రబెల్లి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని హామీ ఇచ్చారు. వారికి అన్ని విధాల అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఈదురు ఐలయ్య, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్రీరామ్ సుధీర్, ఎన్ఆర్ఐ పాకనాటి సునిల్ రెడ్డి, సోమారెడ్డి, రామకృష్ణ రెడ్డి, కొరిపల్లి సర్పంచ్ గాజుల శోభ ప్రసాద్ రావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఆరుట్ల వెంకట్ రెడ్డి తదితరులు ఉన్నారు.



గొల్ల కురుమలు అన్ని రంగాల్లో ముందుండాలి

- జిల్లా వెటర్నరీ సహాయ సంచాలకులు భూసాని వెంకన్న యాదవ్
- జీఎంపీఎస్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-తొర్రూరు

గొల్ల కురుమలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెంది రాణించాలని జిల్లా వెటర్నరీ సహాయ సంచాలకులు (ఏడి) భూసాని వెంకన్న యాదవ్ అన్నారు. ఆదివారం తొర్రూరు డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనంలో సంఘం జిల్లా నాయకులు బొమ్మనబోయిన వెంకన్న యాదవ్ అధ్యక్షతన జిల్లా గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా వెటర్నరీ సహాయ సంచాలకులు వెంకన్న యాదవ్ మాట్లాడుతూ సమాజంలో గొల్ల కురుమలు అనేక రకాలుగా వెనుకబడి ఉన్నారని, అక్షరాస్యతలో గొర్రెల పెంపకందార్ల కుటుంబాలలో చాలా తక్కువ శాతంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నత చదువులు చదివించి అన్నిరంగాల్లో ముందు ఉండేలా తల్లిదండ్రులు కృషి చేయాలని కోరారు. గొల్ల కురుమలు సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో మరింత చైతన్యవంతమై అభివృద్ధి కావాల్సిన అవసరం ఉందని సూచించారు. ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలను గొల్ల కురుమలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. డీడీలు కట్టి ఉన్న గొల్ల కురుమలకు వెంటనే ప్రభుత్వం గొర్రెల పంపిణీ చేయాలని కోరారు. నిరుద్యోగులుగా ఉన్న గొల్ల కురుమ యువతకు 50శాతం సబ్సిడీతో గొర్రెల ఫామ్ పెట్టుకునేలా ప్రభుత్వం రుణాలు ఇచ్చి ప్రోత్సహించి ఉపాధి కల్పించాలని కోరారు. గొల్ల కురుమ యువకులందరూ ఆర్థిక, రాజకీయ రంగాల్లో ముందుండాలని ఆకాంక్షించారు. అనంతరం గొల్ల కురుమలకు నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈకార్యక్రమంలో జీఎంపిఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పయ్యావుల మల్లయ్య, బొల్లం అశోక్, లైన్మెన్ బోజాలు యాదవ్, అడ్వకేట్ బొల్లం వెంకటేష్, మేకల కుమార్,పరిషబోయిన మహేష్, మల్లేష్, యాకన్న, మురళి, మహేష్, నాగరాజు, కుమార్, సోమలింగం, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.



యువత ఉజ్వల భవిష్యత్తుకు క్రీడలు దోహదం

- ఎల్ఎస్ఆర్ కన్స్ట్రక్షన్స్ ఎండి లింగాల రాధా సుధీర్ రెడ్డి
- మదనాపురంలో ముగిసిన జిల్లా స్థాయి గ్రామీణ క్రీడోత్సవాలు

నవతెలంగాణ-గూడూరు

మండలంలోని మదనాపురం గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని లింగాల పద్మ వెంకటరెడ్డి జ్ఞాపకార్థం 12,13,14 తేదీలల్లో నిర్వహించిన జిల్లా స్థాయి కబడ్డీ, వాలీబాల్, షటిల్, క్రికెట్, చెస్, క్యారం బోర్డ్ క్రీడోత్సవాలు ఆదివారం విజయవంతంగా ముగిసాయి. ఈసందర్భంగా ఎల్ఎస్ఆర్ కన్స్ట్రక్షన్స్ ఎండి లింగాల రాధా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ యువత ఉజ్వల భవిష్యత్తుకు క్రీడలు దోహదం చేస్తాయని, క్రీడల్లో రాణించడం ద్వారా యువతకు విద్యా, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని, గ్రామీణ స్థాయి క్రీడల అభివృద్ధికి ప్రభుత్వాలు పెద్దపీట వేసి యువతలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాలను వెలికి తీయాలని ప్రభుత్వాలను కోరారు. నేడు జరిగిన ఫైనల్స్ పోటీల్లో షటిల్ ప్రథమ బహుమతి బ్రాహ్మణపెల్లి టీం, ద్వితీయ బహుమతి సూరిపెల్లి, చెస్ ప్రథమ బహుమతి గుండెంగ గ్రామానికి చెందిన కందిక శ్రీను, ద్వితీయ బహుమతి గాజుల గట్టు గ్రామానికి చెందిన సంతోష్, అలాగే కబడ్డీ, వాలీబాల్, క్రికెట్, క్యారం బోర్డ్ క్రీడాలల్లో గెలుపొందిన క్రీడాకారులకు ప్రథమ, ద్వితీయ బహుమతులకు నగదు పురస్కారంతో పాటు, షీల్డ్‌లను ఎల్ఎస్ఆర్ కన్స్ట్రక్షన్స్ మేనేజర్ ఎక్కటి వాసు దేవరెడ్డి బహుకరించారు.



ఈ క్రీడోత్సవాల విజయవంతానికి క్రీడా సామాగ్రిని అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు బొక్కల ఆరోగ్యం అందించారు. ఈ క్రీడోత్సవాల ముగింపు కార్యక్రమాల్లో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు లింగాల యాదవ రెడ్డి, గోడ వాల్య, మోహన్, మాలతి, బాలాజీలతో పాటు అంబేద్కర్ యువజన సంఘం నాయకులు శ్రీను, వెంకన్న, అజయ్, కరుణాకర్, కృష్ణ, మహేందర్, నరేష్, విష్ణు, సాయి, వెంకటేష్, స్వామి, రాజు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు 'బొల్లెపల్లి' రాజీనామా

- కాంగ్రెస్ వైపు అడుగులు

నవతెలంగాణ-రఘునాథపల్లి

స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ కాంగ్రెస్ టికెట్‌నాశించి భంగపడ్డ డాక్టర్ బొల్లెపల్లి కృష్ణ బీఆర్ఎస్‌లో చేరిన విషయం విధితమే. కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి సింగాపురం ఇందిరా వ్యవహార్శైలి నచ్చక బీఆర్ఎస్‌లో చేరిన 'బొల్లెపల్లి' ఎట్టకేలకు ఆ పార్టీకి రాజీనామా చేశారు. తాజాగా ఆయన కాంగ్రెస్‌లో చేరడానికి సన్నద్ధమవుతున్నట్లు సమాచారం. రఘునాధపల్లి మండలం కోమల్లకు చెందిన డాక్టర్ బొల్లెపల్లి కృష్ణ గత రెండేళ్లుగా సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ తాజా శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ టికెట్ ఆశించారు. కాంగ్రెస్ పార్టీ నాయకత్వం టికెట్ సింగాపురం ఇందిరాకు కేటాయించిన నేపథ్యంలో కలిసి పనిచేసేలా 'సింగాపురం' ముందుకు రాకపోవడం, నిర్లక్ష్యం చేసిన నేపథ్యంలో 'బొల్లెపల్లి' బీఆర్ఎస్‌లో చేరి ఆ పార్టీ అభ్యర్థి కడియం శ్రీహరి గెలుపు కోసం ప్రచారం చేశారు. నాడు సిఎల్పీ నేత భట్టి విక్రమార్క పాదయాత్రలోనూ 'బొల్లెపల్లి' చురుగ్గా పాల్గొన్నారు. బీఆర్ఎస్‌లో ఇముడలేక, సీఎం రేవంత్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షించి తిరిగి కాంగ్రెస్‌లో చేరనున్నట్లు ప్రచారం జరుగుతుంది. ఈ మేరకు ఆయన తన అనుచరులతో మంతనాలు సాగిస్తున్నట్లు సమాచారం. త్వరలోనే ఆయన తన నిర్ణయాన్ని ప్రకటించే అవకాశాలున్నట్లు ప్రచారం జరుగుతుంది.





వైభవంగా శ్రీ గోదాదేవి కళ్యాణం

నవతెలంగాణ-పాలకుర్తి

సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని భోగిపండుగ సందర్భంగా మండలంలోని వల్మిడి శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో ఆదివారం శ్రీ రంగనాయక గోదాదేవి కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి వ్రతంలో భక్తులు పాల్గొన్నారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామివారి కల్యాణాన్ని కనులారా తిలకించారు. కల్యాణం సందర్భంగా భక్తులతో ఆలయం సందడిగా మారింది.ఈ సందర్భంగా భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ ఈవో భాగం లక్ష్మీ ప్రసన్న ఆలయంలో కల్యాణ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

నలుగురు పేకాటరాయులు అరెస్ట్

నవతెలంగాణ-ఇనుగుర్తి

మండల కేంద్రంలో ఆదివారం రాత్రి కేసముద్రం ఎస్ఐ వంశీధర్ ఆధ్వర్యంలో పేకాట స్థావరంపై దాడులు నిర్వహించగా పేకాట ఆడుతూ ఇనుగుర్తికి చెందిన నలుగురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి సెల్ ఫోన్లు, ఇరవై ఐదు వేల ఎనిమిది వందల రూపాయలు నగదు స్వాధీనం చేసుకొన్నట్లు ఎస్సై వంశీధర్ తెలిపారు.

అంగరంగ వైభవంగా మల్లన్న జాతర

నవతెలంగాణ-ఆత్మకూర్

మండలంలోని తిరుమలగిరి గ్రామంలో కొలిచిన వారికి కొంగుబంగారంగా వెలుగొందుతున్న మల్లన్న జాతర అంగరంగ వైభవంగా జరుగుతోంది. ఆదివారం తిరుమలగిరి శివారులో వెంచేసి ఉన్న మల్లన్నకు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో పట్నాలు బోనాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రంపిసా మనోహర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అనాదిగా వస్తున్న మల్లన్న జాతరను ఒగ్గు పూజారుల చేత పట్నాలు బోనాలు మల్లన్నకు చెల్లించడం జరుగుతుందన్నారు. జాతరలో మల్లన్నకు అత్యంత భక్తిశ్రద్ధలచే ప్రత్యేక పూజలు నిర్వహించి పట్నాలు, బోనాలు వేశారు. ఈ జాతరకు ఆత్మకూరు మండలంలోని ఆయా గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ గోదారంగనాథుల కళ్యాణం

- భక్తి శ్రద్ధలతో తిలకించిన భక్తులు

నవతెలంగాణ-పరకాల

పరకాల మండలంలోని రామాలయ దేవస్థానం వ్యవస్థాపకురాలు చిట్టిరెడ్డి సమ్మక్క-(కీ.శే.పుల్లారెడ్డి) ఆద్వర్యంలో ఆదివారం రోజున శ్రీ గోదారంగనాథ స్వామి కళ్యాణ మహోత్సవం వేద పండితుల మంత్రోచ్చారణాల నడుమ అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు రమేష్ ఆచార్యులు, ప్రత్యేక అర్చకులు శ్రీధరాచార్యులు, రామ్మోహనాచార్యులు పాల్గొని ఈ వేడుకను కనుల విందుగా ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలోని కళ్యాణ మండపం వద్ద ఉత్సవ విగ్రహాలను సర్వాంగ సుందరంగా అలంకరించి స్వామి వారి కళ్యాణ మహోత్సవం నిర్వహించగా, గోవింద నామస్మరణతో ఆలయ పరిసరాలు మార్మోగాయి. ఉదయం సుప్రభాత సేవతో పాటు స్వామివారికి ప్రత్యేక పూజలు చేపట్టి కనుల విందుగా కళ్యాణం జరిపించారు. ఆలయ వ్యవస్థాపక కుమారులు చిట్టిరెడ్డి వెంకట్ రెడ్డి భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించారు.

ఈ కళ్యాణ మహోత్సవానికి విశిష్ట అతిథులుగా రవ్వ రాజు-రాధికా దంపతులు శ్రీరామ్ రెడ్డి దంపతులు హాజరై స్వామివారి కళ్యాణంలో శ్రీ గోదా రంగనాథులకు పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ కళ్యాణ మహోత్సవానికి రావుల రేణుక-దేవేందర్ దంపతులు భక్తులకు అన్నదానం చేపట్టారు. ఈ కార్యక్రమంలో క్రిష్టాది స్వప్న-నరేష్ కుమార్ దంపతులు, బెజ్జంకి రాజేందర్-సౌమ్య దంపతులు, మహిళలు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం భక్తులకు ఆలయ అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలు, ఆశీర్వాదనాలు అందజేశారు.

క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలి

నాంపల్లి ట్రాఫిక్ సిఐ నాగమల్లు - ఉమ్మడి జిల్లా విజేతగా అశోక్ నగర్

నవతెలంగాణ-పాలకుర్తి



క్రీడా స్ఫూర్తితో క్రీడాకారులు ముందుకు సాగాలని హైదరాబాద్ నాంపల్లి ట్రాఫిక్ సిఐ అంజపల్లి నాగమల్లు క్రీడాకారులకు పిలుపునిచ్చారు. యువ చైతన్య యూత్ పదవ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 12 నుండి మండల కేంద్రంలో గల ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న ఉమ్మడి వరంగల్ జిల్లా కబడ్డీ పోటీలు ఆదివారం ముగిశాయి. ఉమ్మడి వరంగల్ జిల్లా కబడ్డీ పోటీల్లో విజేతగా అశోక్ నగర్ మొదటి బహుమతిని సాధించుకుంది. యువ చైతన్య యూత్ అధ్యక్షుడు ఎడవల్లి సోమేశ్వర్ ఆధ్వర్యంలో జరిగిన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో మహాత్మ హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకులు గంట రవీందర్, రిటైర్డ్ సైనిక అధికారుల రాష్ట్ర చైర్మన్ డాక్టర్ కల్నన్ బిక్షపతి, పాలకుర్తి సర్పంచ్ వీరమనేని యాకాంతరావు, యువ చైతన్య యూత్ గౌరవాధ్యక్షులు మారం శ్రీనివాస్, పాలకుర్తి ఎంపీటీసీ కమ్మగాని పుష్పలీల నాగన్న గౌడ్, బొగ్గారపు నాగరాజుతో కలిసి మెమొంటోలను నగదు పారితోషికాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నాగమల్లు మాట్లాడుతూ క్రీడాకారులు రాబోవు తరాలకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. క్రీడలు ఐక్యమత్యాన్ని, స్నేహ భావాన్ని పెంపొందిస్తాయని, క్రీడలతో పాట దేశ రక్షణలో యువకులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని పిలుపు నిచ్చారు. యువత మత్తు పానీయాలకు, మాదక ద్రవ్యాలకు బానిస కాకుండా నివారించేందుకు కంకణ బద్దులు కావాలని సూచించారు. యువ చైతన్య యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి వరంగల్ జిల్లా కబడ్డీ పోటీల్లో మొదటి బహుమతిని అశోక్ నగర్ గెలుచుకోగా, రెండవ బహుమతి ఈరవెన్ను, మూడవ బహుమతి మచ్చుపహాడ్, నాల్గవ బహుమతి యువ చైతన్య యూత్ పాలకుర్తి, ఐదవ బహుమతి పీచార, ఆరవ బహుమతి నిడిగొండ కైవసం చేసుకున్నాయి. ఉమ్మడి జిల్లా స్థాయి కబడ్డీ పోటీల్లో ఆల్ రౌండర్‌గా ఇరవెన్ను గ్రామానికి చెందిన ఎల్.సాయి, బెస్ట్ రైడర్‌గా అశోక్ నగర్‌కు చెందిన శివాజీ, డిఫెండర్‌గా పాలకుర్తికి చెందిన గణేష్‌లు ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పుష్కారి శ్రీనివాసరావు, డాక్టర్ చుక్కారామయ్య ఫౌండేషన్ అధ్యక్షుడు మాచర్ల పుల్లయ్య, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పసునూరి నవీన్, పాలకుర్తి, దేవరుప్పుల ఎస్సైలు లింగారెడ్డి, శ్రావణ్ కుమార్, మాజీ క్రీడాకారులు దేవగిరి రామన్న, డివిఆర్ శర్మ, వన్నీరు వెంకన్న, పాలకుర్తి ఉపసర్పంచ్ తరాల చంద్రబాబు, మండల విద్యాశాఖ నోడల్ అధికారి పోతుగంటి నర్సయ్య పిఈటిలు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ సిరికొండ పరామర్శ

నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట గ్రామానికి చెందిన రిటైర్డ్ టీచర్ కోమటి వీరస్వామి అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబాన్ని ఆదివారం ఎమ్మెల్సీ, మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి వీరస్వామి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయనవెంట నాయకులు బలిజే నరసింహారాములు, గంట శ్యాంసుందర్ రెడ్డి, దుంపల మహేందర్ రెడ్డి, పోతు రమణారెడ్డి, పొడిశెట్టి గణేష్, ఎండి రాజ మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.



షాట్ సర్క్యూట్‌తో ఇంటి సామగ్రి దగ్ధం...

• రూ.50 వేల వరకు నష్టం

నవతెలంగాణ-మల్హర్‌రావు

ప్రమాదవశాత్తు ఓ ఇంట్లో కరెంట్ బోర్డు షాట్ సర్క్యూటై ఇంట్లో సామాగ్రికి అంటుకొని రూ.50 వేల వరకు నష్టం వాటిల్లిన సంఘటన మండలంలోని ఇప్పలపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని కేశారం పల్లిలో చోటు చేసుకుంది. ఇంటి యజమాని పోచంపల్లి మల్లయ్య పూర్తి కథనం ప్రకారం... ఆదివారం మధ్యాహ్న సమయంలో తన ఇంట్లో ఉన్న విద్యుత్ బోర్డు నుంచి ప్రమాదవశాత్తు షాట్‌సర్క్యూటై పక్కనున్న బట్టలకు, బ్యాగులకు మంటలు అంటుకొని కాలిపోయునట్లుగా కన్నీరుమున్నీరైయ్యాడు. బట్టల్లో రూ.15 వేలు నగదు, బ్యాగుల్లో ఉన్న విలువైన బట్టలు, కరెంట్ తీగలు, ఇంటి పై రేకులు ధ్వంసం కావడంతో రూ.50వేల వరకు ఆస్తి నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేశాడు. ఆర్థికంగా ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాడు.





సుందరయ్య నగర్‌లో సంక్రాంతి సంబరాలు

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండల పరిధి పస్రా గ్రామం లోని సుందరయ్య నగర్‌లో ఆదివారం భోగి సంక్రాంతి సంబరాలను సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భోగి, సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని పార్టీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు ఉత్సాహంగాపాల్గొని రంగురంగుల ముగ్గులు వేసి ఆహ్లాద పరిచారు. కాలనీలో పార్టీ గ్రామ కమిటీ కార్యదర్శి కడారి నాగరాజు అధ్యక్షతన జిల్లా కమిటీ సభ్యుడు గొంది రాజేష్, పల్లపు రాజు, గరుగు అయిలయ్య, మహిళా సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు మంచాల కవిత, శాఖ కార్యదర్శి మన్సోజు బ్రహ్మచారి, మల్లారెడ్డి, కొమ్ము రాజు, ముల్కోజు శ్రీనివాస్, కొండయ్య అంజద్ బ్రహ్మచారి తదితరులు ఇంటింటికి తిరుగుతూ ముగ్గుల ఎంపిక చేపట్టారు. ప్రతిభ కనబర్చిన మహిళలకు ఈనెల 16న బహుమతులు అందజేస్తున్నట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళలు సువర్ణ, సరళ అచ్చమ్మ, నాగేశ్వరమ్మ అనూష, సోమమ్మ, సుశీల, సమ్మక్క, రమాదేవి కవిత తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా భోగి పండగ వేడుకలు

నవతెలంగాణ-గోవిందరావుపేట

భోగి పండగ వేడుకలను మండల వ్యాప్తంగా ఆదివారం ఘనంగా నిర్వహించారు. వేకువ జాముననే పలు వీధులలో భోగి మంటలు వేసి భోగి పండుగను ప్రారంభించారు. సమీపంలోని దేవాలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం మకర సంక్రాంతి మంగళవారం కనుము పండగను కూడా విశిష్టంగా నిర్వహిస్తామని మహిళలు తెలిపారు. సెలవులు కావడంతో పిల్లలు ఉదయం నుంచి సాయంత్రం వరకు మైదాన ప్రాంతాల్లో పతంగులను ఎగురవేస్తూ ఆహ్లాదంగా గడిపారు. పతంగుల ఎగిరేతలు పిల్లలు ఏమన్నా అశ్రద్ధ వహిస్తారేమోనని పెద్దలు కూడా వారిని వెంటనే ఉన్నారు. ు. హరిదాసులు గంగిరెద్దులు మచ్చుకైన కానరాలేదు. పలు యువజన సంఘాలు రాజకీయ పార్టీలు సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.



వైభవంగా గోదాదేవి రంగనాయక స్వామి కళ్యాణం

నవతెలంగాణ-మహదేవపూర్

శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ దేవాలయమైన శ్రీ రామాలయంలో ఆదివారం భోగి పండుగ సందర్భంగా ప్రధాన అర్చకులు త్రిపురారి కృష్ణమూర్తి శర్మ, రామాలయం అర్చకులు రామాచారి ఆధ్వర్యంలో వేద పండితులు అర్చక స్వాములు శ్రీ గోదాదేవి రంగనాయక స్వామి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. కళ్యాణ మహోత్సవం లో పాల్గొన్న వారందరికి మంచిర్యాల జిల్లా నీల్వాయి సర్పంచ్ గాలి మధు, సుమలత దంపతుల ఆధ్వర్యంలో పాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ బుర్రి శ్రీనివాస్, కాళేశ్వరం సర్పంచ్ వెన్నపురెడ్డి వసంత, మోహన్ రెడ్డి, ధర్మకర్తలు కామిడి రామ్ రెడ్డి, శ్యాంసుందర్ దేవుడా, ఆరెల్లి సత్యనారాయణ గౌడ్, కుంభం పద్మ తదితరులు పాల్గొన్నారు.



భోగి మంటలతో సందడి...

మండలవ్యాప్తంగా భోగి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వాడవాడలా భోగి మంటలు వేసి సందడిగా గడుపుతున్నారు. గంగిరెద్దుల విన్యాసాలు, హరిదాసుల సంకీర్తనలు, జంగమ దేవరల ఆశీర్వచనాలు, కళారూపాలతో వైభవంగా వేడుకలు జరిగాయి. వేకువజాము నుంచే భోగి మంటలు వేసి, బంధుమిత్రులతో కలిసి జనం సందడి చేస్తున్నారు. చిన్నారులకు భోగి పళ్లు పోసి సంప్రదాయంగా వేడుకలు జరుపుకుంటున్నారు. రంగవల్లులతో వాకిళ్లను సుందరంగా తీర్చిదిద్దారు. ఘుమఘుమలాడే పిండి వంటలు ఆరగిస్తూ, చిన్నాపెద్దా అంతా ఒకే చోట చేరి సందడి చేశారు.

పోలీసుల ఆధ్వర్యంలో డ్రంకన్ డ్రైవ్

నవతెలంగాణ-మహాదేవపూర్



మండల కేంద్రంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై కే ప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. ఆదివారం మండలకేంద్రంలో బొమ్మాపూర్ క్రాస్ వద్ద వాహనాలను క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనదారులకు డ్రంక్ అండ్ డ్రైవ్ చేపట్టారు. అనంతరం వాహన పత్రాలు పరిశీలించాలి ఎస్సై ప్రసాద్ మాట్లాడుతూ.. వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపరాదని అన్నారు. సరైన ధ్రువీకరణ పత్రాలు వెంట ఉంచుకోవాలని, లేదంటే చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమానికే పెద్దపీట : మంత్రి దుద్ధిళ్ల శ్రీధర్‌బాబు

నవతెలంగాణ-మల్హర్‌రావు/మహాదేవపూర్

అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళ్తోందని, వీటిని విస్మరించిన బీఆర్ఎస్ ప్రభుత్వానికి ఓటమి తప్పలేదని రాష్ట్ర ఐటీ పరిశ్రమల,శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత ఆదివారం కాటారం మండల కేంద్రానికి వచ్చిన మంత్రి శ్రీధర్‌బాబుకు కాంగ్రెస్ శ్రేణులు ఘనస్వాగతం పలికారు. గంగారాం ఎక్స్ రోడ్డు నుంచి ప్రత్యేక ప్రచార వాహనంలో దేవరంపల్లి, శంకరంపల్లి, గొల్లపల్లి, ధన్వాడ కిష్టంపేట గ్రామాల మీదుగా కాటారం మండల కేంద్రానికి విజయోత్సవ ర్యాలీతో చేరుకొన్నారు. మహిళలలు కొలాటాలతో భారీ ఎత్తున విజయ యాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం కాటారం మండల కేంద్రంలో మెడికల్ కాలేజి, కాళేశ్వరం, రామగిరి గుట్టలను పర్యాటక కేంద్రాలుగా మార్చి అభివృద్ధి చేస్తామన్నారు. కాటారం నుంచి పెద్దపల్లి వరకు 60 కిలోమీటర్ల మేర రాజీవ్ రహదారిగా మారుస్తనన్నారు. బీఆర్ఎస్ నాయకులు ఎన్ని విమర్శలు చేసినా ప్రజలు ఆశీర్వదించారని, వారికి అందుబాటులో ఉంటూ సేవలందిస్తానన్నారు. పనుల నిమిత్తం ఎవరు హైదరాబాద్‌కు వచ్చి ఖర్చుల పాలై ఆగం కావద్దని, ఎవరికి ఇబ్బందులు ఉన్నా మంథని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తన సిబ్బందికి దరఖాస్తు ఇస్తే సమస్యలు తీరుస్తాన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ



పథకాలు ప్రతి కుటుంబానికి చేరేలా బాధ్యత తమదేన్నారు.

ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు

తనను ఆశీర్వదించి మరొక్కసారి మంథని నియోజకవర్గ శాసనసభ్యునిగా, రాష్ట్ర మంత్రిగా అవకాశం వచ్చిన నేపథ్యంలో ఓటువేసి ఆశీర్వదించిన నియోజకవర్గ ప్రజలకు ప్రత్యే కృతజ్ఞతలని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. మండలానికి విచ్చేసిన ఆయనకు ఘనస్వాగతం పలికి,నాగులమ్మ నుంచి కొయ్యూర్ వరకు ద్విచక్ర వాహనాలతో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. కొయ్యూంలో శ్రీపాదరావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మంత్రి మాట్లాడారు. ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు తుచ తప్పకుండా అమలు



చేస్తోందన్నారు. ఇప్పటికే ప్రభుత్వం రెండు గ్యారంటీలు అమలు చేసిందని, త్వరలో మిగతావి అమలు చేస్తుందన్నారు. ప్రభుత్వ పథకాలు ప్రతి ఇంటికి చేరుతాయని, పైరవీలు ,లంచాలు కానీ ఇవ్వొద్దన్నారు. ఎంపీపీ చింతలపల్లి మల్హర్‌రావు,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బడితేల రాజయ్య, సింగిల్ విండో డైరెక్టర్లు ఇప్ప మొండయ్య, వొన్న తిరుపతిరావు, బొమ్మ రమేష్ రెడ్డి, సంగ్గెం రమేష్, ఎంపీటీసీ ఏనుగు నాగరాని, జిల్లా మత్స్య శాఖ డైరెక్టర్ జంగిడి శ్రీనివాస్, జంగిడి సమ్మయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గద్దం క్రాంతి,మహిళ అధ్యక్షురాలు కొండ రాజమ్మ,ప్రధాన కార్యదర్శి వేల్పుల రవి,కేశారపు చెంద్రయ్య, ఇందారపు చెంద్రయ్య, ప్రభాకర్,రాజా సమ్మయ్య పాల్గొన్నారు.





క్రీడలతో స్నేహభావం పెంపొందుతుంది

• వాలీబాల్ కబడ్డీ క్రీడలను ప్రారంభించిన ఎమ్మెల్యే గండ్ర

నవతెలంగాణ-రేగొండ

క్రీడలతో స్నేహభావం పెంపొందుతుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఆదివారం గోరి కొత్తపల్లి మండల కేంద్రంలో ముదిరాజ్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వాలీబాల్ కబడ్డీ క్రీడలను ఆయన ముఖ్య అతిథిగా హాజరై వాలీబాల్ ఆడుతూ క్రీడలను ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు మాట్లాడుతూ క్రీడలు శరీరక దఢత్వంతో పాటు, మానసిక ఉల్లాసానికి ఎంతగానో తోడ్పడతాయని అన్నారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని ఓడిన వారు నిరాశ పడకుండా గెలుపే లక్ష్యంగా ఆడాలని కోరారు. గ్రామాల్లో యువత క్రీడలపై ఆసక్తి చూపి, క్రీడా విభాగంలో ఉద్యోగాలను సంపాదించుకోవచ్చని సూచించారు. క్రీడలతో మండలానికి తమ గ్రామానికి రాష్ట్రానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని క్రీడాకారులకు సూచించారు. అనంతరం స్నేహ యూత్ ఆధ్వర్యంలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని గ్రామంలోని మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి అందులో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ముగ్గుల పోటీల్లో పాల్గొన్న ప్రతి మహిళకు షీల్డ్‌లతో పాటు వివిధ రకాల బహుమతులు అందజేశారు. కాంగ్రెస్ జిల్లా నాయకులు గాజర్ల అశోక్, నాయకులు సూరం వీరేందర్, లీగల్ సెల్ జిల్లా నాయకులు బోట్ల థామస్, మేకల బిక్షపతి, గైకోటి రవి, ఓం ప్రకాష్, వైనాల ప్రభాకర్ సుదర్శన్ పత్తి తిరుపతి, పట్టేం శంకర్, బండారి దేవేందర్, బోయిని వినోద్, బిక్షపతి, ప్రేమాజీ, రొంటాల సదానందం, తిరుపతి రావు, విష్ణు, మహేందర్ పాల్గొన్నారు.

లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే

రేగొండ మండలంలోని కొడవటంచ సుప్రసిద్ధ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని ఆదివారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు దర్శించుకు ని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అంతకు ముందు ఎమ్మెల్యేకు ఆలయ అర్చకులు ఘన స్వాగతం పలికారు. ఎస్ఎస్ఆర్ విద్యాసంస్థల అధినేత నాయినేని సంపత్ రావు, కోటంచ ఆలయ చైర్మన్ మాదాడి అనితా కరుణాకర్‌రెడ్డి, గుటోజు కిష్టయ్య, ములకనూరు బిక్షపతి, గండి తిరుపతి, గుల్ల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



మేడారంలో 'చలో మేడారం' ఫోక్స్ సాంగ్ పాటల చిత్రీకరణ

నవతెలంగాణ-తాడ్వాయి



మేడారంలో వన దేవతల సన్నిధిలో ఎస్ ఎస్ ఫోక్స్ హంగామా న్యూస్ ఛానల్ ద్వారా గత రెండు రోజుల నుండి పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్దబోయిన జగ్గారావు ఆధ్వర్యంలో డైరెక్షన్ ప్రొడ్యూసర్ డాక్టర్ కంత్తి సంపత్, రఘు జాన్‌లు నటీనటులు నిహల్ గంగావత్-టోనీ కిక్ ల ద్వారా ఫోక్ సాంగును చిత్రీకరించారు. వనదేవతల గద్దెల ఆవరణలో జంపన్న వాగులో ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ఎడ్లబండ్ల ద్వారా ఆదివాసి నత్యాలతో చిత్రీకరించారు. మేడారం లో అందరిని ఆకట్టుకున్నాయి. చలో మేడారం ఫోక్ సాంగ్ ఆదివాసి సంస్కతులకు అద్దం పట్టే విధంగా చిత్రీకరించారు. ఈ కార్యక్రమంలో జాతీయ పరిశోధకులు డాక్టర్ కత్తి మల్లయ్య మాట్లాడుతూ అంతరించిపోతున్న కళలు, బడుగు బలహీన వర్గాల ప్రజలు కూడా ఎదిగే విధంగా ప్రభుత్వం కషి చేయాలన్నారు. ఎస్ ఎస్ టి బి సి మైనార్టీ కళాకారులకు ప్రత్యేక ప్రోత్సకాలనుంచి కలను అంతరించిపోకుండా రాబోవు తరాలకు అందించవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని, కలలు కనుమరుగు చేయకుండా ఆదుకోవాలని కన్నీరుమున్నీరు తో ప్రభుత్వానికి వ్యక్తం చేశారు.

డేంజర్ జోన్‌లో ఉన్న ఇండ్లు, భూములకు

పరిహారం, ప్యాకేజి ఇప్పించాలి

• మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు తాడిచెర్ల భూ నిర్వాసితుల వినతి

నవతెలంగాణ-మల్హర్‌రావు

తాడిచెర్ల కాపురం బ్లాక్-1ఓసీపీకి 500 మీటర్లు డేంజర్ జోన్‌లో ఉన్న సుమారు 2,800 ఇండ్లకు, భూములకు నష్టపరిహారం, ఆర్‌అండ్ఆర్ ప్యాకేజి, సురక్షితమైన ప్రాంతంలో పునరావాసం ఏర్పాటు చేయించాలని కోరుతూ ఆదివారం మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు తాడిచెర్ల భూ నిర్వాసితులు వినతిపత్రం అందజేశారు. ఈ సం దర్భంగా వారు మాట్లాడారు. ఓసీపీకి డేంజర్ జోన్‌లో ఉన్న ఇండ్లకు టీఎస్ జెన్కో కంపెనీ ఇంటి నెంబర్లు కేటాయించి,14-12-2022న పలు దినపత్రికల్లో ప్లినిమరి నోటిఫికేషన్ ఇచ్చారని తెలిపారు. దాని కాలపరిమితి 12 నెలలు మాత్రమే నని, రెండు నెలలు కాలపరిమితి ఉండగానే సం బంధిత జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకవెళ్లినట్లు తెలిపారు. కాగా జెన్కో కంపెనీ అధికారులు ఇంకా డబ్బులు వేయలేదని కలెక్టర్ చెప్పారని అన్నారు. ఈ విషయంపై తమ దష్టికి తీసుకరాగ జెన్కో సిఎండీతో గతంలో ఫోన్లో సంప్రదించగా బడ్జెట్ లేదని చెప్పడం జరిగిందని వివరించారు. తాడిచెర్ల ఓసిపిలో బ్లాస్టింగ్ బాంబుల దెబ్బలతో ఇండ్లు నేల మట్టమై, ఇంటి గోడలు భారీగా పగుళ్లు తెలుతున్నా యని, బ్లాస్టింగ్ వల రసాయన విషపు వాయువుతో ప్రజలకు ఊపిరితిత్తుల,క్యాన్సర్,గుండె జబ్బులు తదితర వ్యాధుల బారిన పడి చనిపోతున్నారని వాపోయారు. గత ప్రభుత్వంలో మాకు జరిగిన అన్యాయాన్ని దృష్టిలో పెట్టుకొని సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భూనిర్వాసితులు కేశారపు చెంద్రయ్య, తాండ్ర మల్లేష్, ఇందారపు చెంద్రయ్య, బండి రాజయ్య ఇందారపు సారయ్య, తాండ్ర సదయ్య పాల్గొన్నారు.



జ్వాలయూత్ ట్రస్ట్ నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-మంగపేట

జ్వాలాయూత్ ట్రస్ట్ నూతన మండల కమిటీని ఎన్నుకున్నట్లు ట్రస్ట్ చైర్మన్ కోడెల నరేష్ తెలిపారు. మండల కేంద్రంలోని శ్రీ ఉమా చంద్ర శేఖరస్వామి దేవ స్థానంలో ఆదివారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఈ ఎన్నిక జరిగినట్లు తెలిపారు. జ్వాలా యూత్ గౌరవ సలహదారులు కమిటీ సభ్యులు సమక్షంలో జ్వాలాచారిటబుల్ ట్రస్ట్ కమిటీ చైర్మన్ గా కోడెల నరేష్ ను ప్రధాన కార్యదర్శిగా మునిగాల రాకేష్‌ను, వైస్ చైర్మన్‌గా పుల్లంశెట్టి అజయ్, కస్పా ముకుందంను, కార్యదర్శులుగా బండపల్లి రవిగౌడ్, ఆత్మకురి సతీష్ లను కోశాధికారిగా ముప్పారపు రాజు, కొండపర్తి నగేష్‌లను, ప్రచారకార్యదర్శులుగా గగ్గురి మహేష్, ఇంత్యాజ్‌లు ప్రీడియా ఇంచార్జిగా గుగ్గిల్ల సురేష్, సోషల్ మీడియా ఇన్‌చార్జిగా కర్రి రామ్మోహన్, నూతులకంటి రాకేష్ లను ముఖ్యగౌరవసలహదారులుగా కొలగట్ల నరేష్ రెడ్డి,చాదా మల్లయ్య,గఫ్ఫార్ ఖాన్ ,బాబా కళ్లెబోయిన సురేష్‌ను ఎన్నుకున్నట్లు నరేష్ వెల్లడించారు. గతంలో మాదిరిగానే ఆపదలోవున్న పేదలకు తమ ట్రస్ట్ ద్వారా సేవలను నిరంతరం అందించేందుకు కషి చేస్తామని చైర్మన్‌గా ఎన్నికైన నరేష్ తెలిపారు.

ఆర్టీఐ క్యాలెండర్-2024 ఆవిష్కరణ

• పాల్గొన్న హెడ్ కానిస్టేబుల్ మోహన్‌రెడ్డి

నవతెలంగాణ -మహాముత్తారం

సమాచార హక్కు చట్టాన్ని ఆయుధంగా వాడుకుంటూ, అవినీతి నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని మహాముత్తారం హెడ్ కానిస్టేబుల్ మోహన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం మహాముత్తారం పోలిస్ స్టేషన్‌లో సమాచార హక్కు చట్టం రక్షణ వేదిక-2024 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అవినీతి అక్రమాలను ఎదుర్కొనేందుకు యువత, రైతులు, ప్రజలు సమాచార హక్కు చట్టాన్ని వినియోగించుకొని పేద ప్రజలకు న్యాయం చేసే విధంగా ముందుకు నడవాలని అన్నారు. ఈ చట్టాన్ని దుర్వినియోగం కాకుండా చూడవలసిన బాధ్యత అందరిపై ఉందన్నారు. పాలనలో పారదర్శకత, అధికారుల్లో జవాబుదారితనం ఉండాలని సమాచార హక్కు చట్టం రక్షణ వేదిక మల్హర్ మండల అధ్యక్షుడు చింతల కుమార్ యాదవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీఐ మల్హర్ మండల ఉపాధ్యక్షుడు చొప్పరి రాజయ్య, ప్రధాన కార్యదర్శి శేనిగల లక్ష్మన్,కార్యదర్శి బండి సుధాకర్,కానిస్టేబుల్ మహేష్ పాల్గొన్నారు.





మొగుళ్లపల్లి ఎస్సైగా తీగల్ మాధవ్‌గౌడ్...

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

మొగుళ్ళ పల్లి నూతన ఎస్సైగా తీగల మాధవ్ గౌడ్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ ఎస్సైగా పని చేసిన జాడి శ్రీధర్ జిల్లా వీఆర్ కు బదిలీ అయ్యారు. రేగొండ ఎస్సైగా పని చేసిన మాధవ్ గౌడ్ బదిలీపై మొగుళ్ళ పల్లికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణ విషయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ విధులు నిర్వహిస్తానని తెలిపారు.



మహాదేవపూర్ ఎస్సైగా ప్రసాద్...

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలం నూతన ఎస్ఐగా కె ప్రసాద్ పదవీ బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేసిన ఎస్ రాజకుమార్ భూపాలపల్లి జిల్లా హెడ్ క్వార్టర్‌కు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో కాటారం పోలిస్‌స్టేషన్‌లో పనిచేస్తున్న ప్రసాద్‌ను మహదేవ్‌పూర్‌కు బదిలీ చేయగా ఆదివారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ సమస్య అయినా నేరుగా పోలిస్ స్టేషన్‌కు వచ్చి పరిష్కరించుకోవాలన్నారు. మధ్య వర్తులను నమ్మొద్దని, అసాంఘిక శక్తులకు దూరంగా ఉండాలని అన్నారు. అనంతరం నూతన ఎస్ఐకి స్థానిక సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిన అన్నారం మాజీ సర్పంచ్

నవతెలంగాణ-మహదేవపూర్



మహాదేవపూర్ మండలంలోని అన్నారం మాజీ సర్పంచ్ పానం రాజబాబు బీఆర్ఎస్ సీనియర్ నాయనుకులు అనసూరి వెంకన్నచ బీఆర్ఎస్ యూత్ నాయకులు నగునూరి స్వామి గౌడ్ అన్నారం ఎంపీటీసీ మంచినీళ్ల దుర్గయ్య కాటారం మండల కేంద్రంలో శనివారం రాత్రి మంత్రి డి శ్రీధర్ బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

నాసిరకంగా రోడ్డు పనులు !

మేడారం బీటీ రోడ్డు పనుల్లో కాంట్రాక్టర్ ఇష్టారాజ్యం !

నవతెలంగాణ -తాడ్వాయి



మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతరకు వచ్చే భక్తులకు ఇబ్బందులు కలుగకుండా 75 లక్షల రూపాయలతో బీటీ రోడ్డు పనులను చేపట్టారు. మేడారం ఆర్టీసీ బస్టాండ్ నుంచి ఊరట్టం క్రాస్ వరకు బిటీ రోడ్డు పనులను గుత్తెదారు చేపట్టారు. అయితే మేడారం జాతర సందర్భంగా భక్తుల వాహా నాలు రద్దీ పెరగడంతో గుత్తేదారు నిబంధనలకు విరుద్ధంగా రోడ్డు పనులను తొందర తొందరగా క్యూరింగ్ లేకుండా చేస్తున్నట్టు ఆరోపణలొస్తు న్నాయి. తారును తొలగించి బీటీ వేసేందుకు పను లను చేపట్టారు. అయితే గుంతలు పడిన రోడ్డును తొలగించాక మళ్లీ బీటీ వేయాల్సి ఉండగా నాణ్యత లేని కంకర వేసి రోడ్డుపనులను చేపడుతున్నట్టు పలువురు ఆరోపిస్తున్నారు. దీంతో జాతరకు వస్తున్న సందర్శకులు ఇబ్బందులు పడుతున్నారు. దుమ్ము ధూళితో ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించకపోవడంతో ప్రమాదాలు కూడా జరు గుతున్నాయి. ఈ రోడ్డును ప్రతి రెండేళ్లకోసారి మరమ్మతులు చేస్తూనే ఉన్నారు, లక్ష లక్షలు నిధులు ప్రజాధనం వేస్ట్ చేస్తున్నారని మండిపడుతున్నారు. ఇలాంటి కాంట్రాక్టర్లను గుర్తించి బ్లాక్ లిస్టులో పెట్టాలని పూజారులు, స్థానికులు కోరుతున్నారు.



అధికారుల జాడే లేదు...

పాత రోడ్డు పనులు రోడ్డును తొలగించి రోలింగ్ చేయకుండా, నాసిరకమైన కంకర పోసి, నీటితో క్యూరింగ్ చేయకుండానే పనులు చేపట్టడం గమనార్హం. కాంట్రాక్టర్ కింది కూలి వారితో గుమస్తాల పర్యవేక్షణలో నిబంధనలకు విరుద్ధంగా పనులు చేస్తున్నా ఉన్నతాధికారుల జాడే కరువైంది. అధికారులు పూర్తిస్థాయిలో పర్యవేక్షణ చేసి నాణ్యతతో పనులను పూర్తి చేయాలని, ప్రజాధనం దుర్వినియోగం చేస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని సందర్శఖులు కోరుతున్నారు.

భూపాలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రస్తుత పాలకవర్గం రద్దు !

నవతెలంగాణ-గణపురం

భూపాలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రస్తుత పాలకవర్గం రద్దు చేస్తూ వ్యవసాయ మరియు సహకార శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. గణపురం మండలం సీతారాంపురం శివారు బంగ్లా పల్లి గ్రామానికి చెందిన పోలుసాని లక్ష్మీనరసింహారావు అధ్యక్షునిగా ఉన్నాడు ఆయనతో పాటు పాలకవర్గమును జీఓ163 12.01.2024 ద్వారా రద్దు ప రుస్తున్నట్లు తెలిపారు. తదుపరి కొత్త పాలకవర్గ నియామకము జరిగేం తవ రకు వరంగల్ జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి పాలకుర్తి ప్రసాద్ రావు పర్స న్ ఇన్‌చార్జిగా నియమిస్తూ డైరెక్టర్ ఆఫ్ మార్కెటింగ్ ఉత్తర్వులు జారీ చేశారు.



కాళేశ్వరం ఆలయాన్ని కలెక్టర్ సందర్శన

నవతెలంగాణ-మహదేవపూర్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా ఆదివారం శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి ఆలయాన్ని కుటుంబ సమేతంగా దర్శిం చుకున్నారు. వారికి దేవస్థానం సూపరింటెండెంట్ బుర్రి శ్రీనివాస్ ఆధ్వర్యంలో అర్చక స్వాములు, వేద పండితులు ఆలయ మర్యాదలతో పూర్ణకుంభ స్వాగతం పలికి ఆహ్వానించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కలెక్టర్ దంపతులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు కామిడీ రామ్ రెడ్డి, శ్యాంసుందర్ దేవుడా, ఆరెల్లి సత్యనారాయణ గౌడ్ పాల్గొన్నారు.

కాళేశ్వరం ఆలయంలో 'రాజేశ్వరి' పూజలు

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వర ముక్తీశ్వర స్వామిని రామగుండం కమీషనర్ ఆఫ్ పోలీస్ రేమా రాజేశ్వరి ఆదివారం దర్శించుకున్నారు. ముందుగా వారికి అర్చక స్వాములు పూర్ణకుంభ స్వాగతం పలికారు. దర్శనం అనంతరం అర్చక స్వాములు వారికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాళేశ్వరం ఎస్ఐ లక్ష్మణ్ రావు, చెన్నూరు సి ఐ వాసుదేవరావు, అర్చకులు, సిబ్బంది పాల్గొనారు.



క్రీడాకారులకు టీషర్ట్స్ పంపిణీ

నవతెలంగాణ -మహాముత్తారం

క్రీడల్లో మంచి ప్రతిభను ప్రదర్శించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించి, తమ గ్రామానికి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుధాటి సుగుణాకర్ రావు అన్నారు.ఆదివారం మహాముత్తారం మండలం బోర్లగూడెం గ్రామపంచాయతీ పరిధి గాజరంపల్లి గ్రామ కబడ్డీ టీం పదిమందికి టీషర్టులు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల నుండి ప్రతిభవంతులైన క్రీడాకారులు ఎంతోమంది ఉన్నారని అన్నారు. ఆరోగ్యవంతమైన జీవితం గడపాలంటే ప్రతి యువత క్రీడల్లో పాల్గొనాలన్నారు. క్రీడల్లో ప్రతిభ కనబరిచిన వారికి ఉన్నత విద్య, ఉద్యోగాల్లో ప్రాధాన్యం ఉంటుందని తెలిపారు. యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా ఉండాలంటే క్రీడలపై ఆసక్తి చూపాలన్నారు. కార్యక్రమంలో గ్రామ యువత పాల్గొంది.



కాంగ్రెస్ ఆధ్వర్యంలో టీషర్ట్స్ పంపిణీ

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ ఎంపిఎల్-2 శ్రీపాద కప్ టోర్నమెంట్ కాళేశ్వరం టీమ్‌కు ఆదివారం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి లక్ష్మి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు లేతకారి రాజబాబు టీషర్ట్స్ పంపిణీ చేశారు. సీనియర్ నాయకులు హైదర్ తదితరులు పాల్గొన్నారు.



క్రీడల్లో గెలుపు ఓటములు సహజం

సర్పంచ్ ఆలూరి కుమారస్వామి

నవతెలంగాణ-గణపురం

క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని ఓడిన వారు నిరుత్సాహం చెందకుండా మరోసారి గెలిచేందుకు ప్రయత్నం చేయాలని నగరంపల్లి సర్పంచ్ ఆలూరి కుమారస్వామి అన్నారు. ఆదివారం నగరంపల్లి గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో క్రీడలు కనుమరుగు అవుతున్నాయని అన్నారు. ఈతరుణంలో యువత ముందుండి క్రీడలను ప్రోత్సహించాలన్నారు. ఈ క్రీడల్లో ప్రథమ బహుమతి యాదవ వారియర్స్ భాష బోయిన నాగరాజు టీం. ద్వితీయ బహుమతి కడ్డీ వారియర్స్ జీడి సుమన్ టీం గెలుపొందగా బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం ఉపాధ్యక్షుడు గొర్రె ఎల్లయ్య, ఆర్ఎంపీ పీఎంపీల అసోసియేషన్ గణపురం మండల అధ్యక్షుడు నడిగోటి రాములు, భాష బోయిన మల్లికార్జున, గొర్రె రవి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుడు మృతి

నవతెలంగాణ- తాడ్వాయి



మండలంలోని లింగాల గ్రామంలో బీఆర్ఎస్ నాయకుడు మృతి చెందిన సంఘటన శనివారం రాత్రి చోటు చేసుకుంది. బంధువులు, గ్రామస్తులు తెలిపిన కథనం ప్రకారం.. ములుగు జిల్లా తాడ్వాయి మండలం లింగాల గ్రామానికి చెందిన ఊకే వీరస్వామి(35) సరిహద్దు మండలం అయిన గుండాల మండలంలో హమాలీ పని చేయడానికి వెళ్లారు. పని పూర్తి అయి అర్ధరాత్రి ఇంటికొచ్చి అన్నం తిని పడుకున్నాడు. తెల్లారేసరికి గుండెపోటుతో మృతిచెందినట్లు కుటుంబీకులు తెలిపారు. హమాలీ పని చేసుకుని రెక్కాడితే గాని డొక్కాడని కుటుంబం వారిది. కుటుంబ యజమాని మృతితో ఆ కుటుంబం అరణ్య గోచరంగా మారింది. మృతుడు ఊకె వీరస్వామి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఆదివాసి సంఘాలు కోరుతున్నాయి.



ఘనంగా గోదా కళ్యాణం

నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి దేవాలయంలో ఆదివారం గోదాదేవి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ కళ్యాణానికి గణపురం ఎస్ఐ మచ్చ సాంబమూర్తి దంపతులు గ్రామస్తులు ఆలయ కమిటీ చైర్మన్ తాళ్లపల్లి గోవర్ధన్‌గౌడ్ దంపతులు హాజరయ్యారు. గోదాదేవి కళ్యాణ మహోత్సవాన్ని, ఆలయ ప్రధాన అర్చకులు గోవర్ధన దూర్వాసాచార్యులు గోవర్ధన శ్రీనివాసచార్యులు కల్యాణాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ప్రతి యేడు నిర్వహించే కళ్యాణ మహోత్సవానికి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు.



మహాదేవపూర్ : మండలం, ఎల్కేశ్వరం గ్రామంలో ఆదివారం సీతారామ చంద్రస్వామి దేవాలయ ప్రాగణంలో గోదారంగనాథుల కళ్యాణ మహోత్సవాన్ని మైత్రేయిని చార్యులు, యతిచార్యులు, ప్రహ్లాదాచార్యుల ఆధ్వర్యంలో అంరంగ వైబవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వికాసతరంగిణిశాఖ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి, కోశాధికారి, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

అయోధ్య రామయ్య అక్షింతలు పంపిణీ

నవతెలంగాణ-గణపురం

మండలం లోని లక్ష్మారెడ్డిపల్లి గ్రామంలో అయోధ్య రామయ్య అక్షింతలను ఆదివారం పంపిణీ చేశారు. సంక్రాంతిని పురస్కరించుకొని గ్రామంలోని శ్రీ రామలింగేశ్వర అభయాంజనేయస్వామి దేవాలయంలో ముందుగా అయోధ్య రామ మందిరం నుండి వచ్చిన అక్షింతలకు గుడి అర్చకులు రాజ్ కుమార్ పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలోని పురవీధుల్లో ఊరేగింపుగా ఇంటింటికి తిరుగుతూ అక్షింతలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మేడిపెల్లి సరిత సతీష్, సర్పంచ్ ఒద్దుల విజయ అశోకరెడ్డి, వీరమల్ల వీరారెడ్డి రెడ్డి, రాజిరెడ్డి, అనూష పాల్గొన్నారు.

ఐదుగురు ఎస్ఐల బదిలీలు

నవతెలంగాణ-మహాదేవపూర్

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఐదుగురు ఎస్ఐల బదిలీలు జరిగాయి. కాటారంలో ప్రొబిషనరీ సర్వీస్‌లో ఉన్న కే ప్రసాద్‌ను మహాదేవపూర్ ఎస్సైగా, ఇక్కడ ఎస్ఐ రాజకుమార్ భూపాలపల్లికి, టీ మాధవ్‌ను రేగొండ నుండి మొగుళ్ళ పెళ్ళికి, ఎస్ రవికుమార్ భూపాలపల్లి నుండి రేగొండకు, జై శ్రీధర్ మొగుళ్లపల్లి పోలీస్ స్టేషన్ నుండి భూపాలపల్లి పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేశారు. శాసనసభ ఎన్నికల తర్వాత జిల్లాలో పోలీస్ శాఖలో మొదటిసారిగా బదిలీలు జరిగాయి.

'పెద్దపల్లి ఎంపీ టికెట్ కేటాయించాలి'

నవతెలంగాణ -మహాముత్తారం

పెద్దపల్లి పార్లమెంట్ టికెట్ తనకు కేటాయించాలని కోరుతూ ఐటీ పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబుకు ఆదివారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జాడి రాజయ్య విన్నవించారు. కాంగ్రెస్ పార్టీలో గత 25 సంవత్సరాలుగా సేవలందిస్తూ పనిచేస్తున్నానని అన్నారు.ేతకాని సామాజిక వర్గానికి చెందిన తనకు పెద్దపల్లి పార్లమెంట్ టికెట్ ఇవ్వాలని అభ్యర్థించారు. జిల్లా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిగా, సర్పంచ్‌గా, సర్పంచ్ మండల ఫోరం అధ్యక్షులుగా, సింగిల్ విండో డైరెక్టర్ గా వివిధ పదవుల్లో ప్రజలకు సేవ చేసినట్టు గుర్తు చేశారు. తనకు ఎంపీ టికెట్ కేటాయించాలని వేడుకున్నారు.శ్రీ

ఇనుగాల వెంకట్రాంరెడ్డికి ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలి : దేవేందర్‌గౌడ్


నవతెలంగాణ-నడికూడ

పరకాల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన, పార్టీ కోసం అహర్నిశలు కృషి చేసిన కాంగ్రెస్ నాయకులు ఇనుగాల వెంకటరామిరెడ్డికి ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలని పరకాల నియోజకవర్గం నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర దేవేందర్ గౌడ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రకటనలో కోరారు. 2014నుండి పరకాల నియోజకవర్గంలోని కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుతూ 2018 ఎన్నికలలో పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే టికెట్ ఆశించినప్పటికి కాంగ్రెస్ అధిష్టానం నిర్ణయం ప్రకారం కొండ సురేఖ కు పరకాల టికెట్ కేటాయించారన్నారు. అప్పటి నుండి ఇప్పటి వరకు పరకాల నియోజకవర్గ కార్యకర్తలను, పార్టీని బలోపేతం చేస్తూ గ్రామ కమిటీలు, మండల కమిటీలు వేసి పార్టీ కోసం కష్ట పడుతున్నాడని అన్నారు. మొన్నటి ఎన్నికలలో రేవూరి ప్రకాష్ రెడ్డి కి టికెట్ కేటాయించినా పార్టీ గెలుపుకు అహర్నిశలు పని చేసిన ఇనగాలకు ఎంమ్మెల్సీ పదవి ఇవ్వాలని కోరారు.





పత్తికి ధర లేక రైతుల దిగాలు



కూలీల కొరతతో నానా తంటాలు

నవతెలంగాణ - నడికూడ

మండలంలోని పలు గ్రామాలలో పత్తి పంట వేసిన రైతులకు దిగాలు మిగులుతోంది. రైతులంతా ఒకేసారి పత్తి ఏరడంతో పెద్ద మొత్తంలో కూలీల కొరత ఏర్పడింది. రూ.350 ఇచ్చినా కూలీలు దొరకలేని పరిస్థితి నెలకొంది. దీంతో రూ. 350 కూలితో పాటు ట్రావెల్ చార్జీలు చెల్లిస్తూ ఇతర గ్రామాల నుండి వలస కూలీలను తీసుకొస్తూ పత్తి ఏరుతున్నారు. వేలకువేలు పెట్టుబడులు పెట్టి పంటలు పం డిస్తే పంట చేతికొచ్చే సమయంలో వర్షాలు నష్టం చేకూర్చాయి. అన్ని కష్టాలకు ఓర్చి పత్తి పండిస్తే క్వింటాలుకు రూ.6900 సీసీఐ చెల్లిస్తే, దళారుల వద్ద కెళ్తే రూ.6 వేలకు కొంటూ నిలువునా ముంచుతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చివరకు పెట్టుబడి కూడా రాలేని పరిస్థితి నెలకొందని రైతులు ఆవేదన చెందుతున్నారు. గత రెండేళ్లుగా ధర లేక నష్టపోతున్న కర్షకులకు ఈ ఏడాది కూడా అదే పరిస్థితి నెలకొంది. ప్రభుత్వం పత్తికి మద్దతు ధర పెంచి రైతులను ఆదుకోవాలని పత్తి రైతులు కోరుతున్నారు.

మద్దతు ధర కల్పించాలి

: మీనుగు రాజేందర్, సర్వపూర్, పత్తి రైతు



ఆరుగాలం కష్టం చేసి వేల కొద్ది అప్పులు తెచ్చి పెట్టుబడులు పెట్టి పంట పండిస్తే పత్తికి మద్దతు ధర లేదు. కనీసం పెట్టుబడి పెట్టిన డబ్బులు కూడా రాలేని పరిస్థితి నెలకొంది. ప్రభుత్వం పత్తికి మద్దతు ధర 10 వేలు కల్పించి రైతులను అప్పుల బాధ నుండి కాపాడాలి.

రైతులను ఆదుకోవాలి

: పత్తి రైతు మోర్తాల శ్రీనివాస్, కొకొండ



గత సంవత్సరం కన్నా పత్తి ధర తగ్గడం.. కూలీల రేటు పెరగడంతో పెట్టుబడి కూడా రావట్లేదు. యాసంగి వేయడానికి పెట్టుబడి లేక ఇబ్బందులు పడుతున్నాం. ప్రభుత్వం రైతుల ఆవేదన అర్థం చేసుకొని పత్తికి గిట్టుబాటు ధర కల్పించి ఆదుకోవాలి. పెట్టుబడి సాయం రైతుబంధు డబ్బులు సకాలంలో జమ చేయాలి .